## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:336 | గురువారం జూలై 09, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## సీఎం రేవంత్‌రెడ్డి తో కెనడా బృందం భేటీ

## తెలంగాణలో పెట్టుబడులపై ఆసక్తి



కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెంచేందుకు కెనడా ప్రతినిధులు ఆసక్తి చూపించారు. మూసీ రివర్‌ఫ్రంట్, మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీపై కెనడా ప్రతినిధులతో సీఎం కీలక చర్చలు జరిపారు. సీఎం నేతృత్వంలోని తెలంగాణ బృందం కెనడాలో పర్యటించాలని ప్రతినిధులు ఆహ్వానం పలికారు. తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు కెనడా కంపెనీలకు సీఎం ఆహ్వానం పలికారు. హరిత ఆర్థిక వ్యవస్థ, సౌర విద్యుత్ రంగాల్లో కెనడా సహకారం కోరారు సీఎం. హైదరాబాద్‌లో కెనడా యూనివర్సిటీల మల్టీ-క్యాంపస్ ఏర్పాటు ప్రతిపాదన చేశారు. ఐటీ, లైఫ్ సైన్సెస్, డిఫెన్స్, ఏరోస్పేస్‌లో తెలంగాణ పురోగతిని ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణపై కెనడా కంపెనీల విశ్వాసం పెరుగుతోందని సీఎం రేవంత్, క్రిస్ కూటర్ తెలిపారు. ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణను హైకమిషనర్ ప్రశంసించారు. ఇంధనం, పట్టణాభివృద్ధి, డిఫెన్స్ రంగాల్లో కెనడా ట్రేడ్ డెలిగేషన్ త్వరలో తెలంగాణకు రానుందని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తామని కెనడా ప్రతినిధులు హామీ ఇచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డిని అంతర్జాతీయ ప్రతినిధులు కలిశారు. నిలి గిల్బర్ట్, మహేశ్ కొండూరు అమిత్ మెహ్రా ,దిలెక్ , థామస్ ఫ్రోలిక్, సెంథిల్ తొండమాన్, సీఎంని కలిసిన వారిలో ఉన్నారు.

## ఎన్నికలు ఎప్పుడైనా వార్ వన్ సైడే



- ఇప్పటికే బిఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధి చెప్పారు
- పేదల సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోంది
- జూరాల, నెట్టంపాడు ముంపు భూనిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు
- జోగులాంబ జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

పేజి 2లో ▶



## ప్రభుత్వ కార్యక్రమాలకు డిజిటల్ ప్రచారం

- డిజిటల్ కమ్యూనికేషన్ బలోపేతంపై మంత్రి పార్థసారథి సమీక్ష
- ప్రభుత్వ పథకాలు వేగంగా ప్రజల్లోకి వెళ్లాలి
- ప్రచారంలో డిజిటల్ ఇన్‌ఫ్లుయెన్సర్ల భాగస్వామ్యం
- రీల్స్ మరియు షార్ట్ వీడియోలపై ప్రత్యేక కార్యాచరణ
- గ్రామస్థాయి వరకు సోషల్ మీడియా యూనిట్లు

2లో

## ఆలయాలపై అసత్య ప్రచారాలు వద్దు

- భక్తిని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దు
- ఆలయాల అభివృద్ధి, ధర్మ పరిరక్షణే లక్ష్యం
- ప్రధాన దేవాలయాల్లో పెరిగిన భక్తులు, ఆదాయం
- రూ.789 కోట్లతో ఆలయాల అభివృద్ధి పనులు
- సమీక్షలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి



2లో

## కనీస మద్దతు ధరకు

## పొగాకు కొనాల్సిందే

- పెద్దఎత్తున పొగాకు కొనుగోళ్లు జరపాలి
- టొబాకో బోర్డు పనితీరుపై సీఎం అసంతృప్తి
- రైతుల్ని ఇబ్బంది పెడితే కంపెనీలపై చర్యలు
- కిలోకు రూ.200 తగ్గకుండా కొనుగోళ్లు జరగాలి
- పొగాకు కొనుగోళ్లపై ముఖ్యమంత్రి సమీక్ష



**అమరావతి, జూలై 08**
రైతుల్లో నమ్మకం, ధైర్యం కల్పించేలా వెంటనే పొగాకు కొనుగోళ్లు పెద్దఎత్తున జరపాలని, ఇందుకోసం వేలం ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పొగాకు కంపెనీలను ఆదేశించారు. సచివాలయంలో పొగాకు కొనుగోళ్లపై అధికారులు, ట్రేడర్లతో సీఎం సమీక్ష నిర్వహించారు. ట్రేడర్లు కొనుగోళ్లు తగ్గించడం సరికాదని, టొబాకో బోర్డు పనితీరుపైనా అసంతృప్తి వ్యక్తం చేశారు.

పేజి 2లో ▶

## శ్రీవారి భక్తులకు సూచన.. ఈ తేదీల్లో వీఐపీ బ్రేక్ దర్శనం రద్దు



2లో

## ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధిలో ముందడుగు

## రూ.12 కోట్లతో నాగర్‌కర్నూల్ నూతన బస్ స్టేషన్‌కు శంకుస్థాపన

- నాగర్‌కర్నూల్-వనపర్తి మధ్య ఆర్టీసీ సర్వీసుల ప్రారంభం
- ఆర్టీసీని నష్టాల నుంచి లాభాల బాటలోకి తీసుకొచ్చాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల డైట్, కాస్మెటిక్ ఛార్జీలను పెంచి వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో రూ.12 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన ఆర్టీసీ బస్ స్టేషన్‌కు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మరో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం నాగర్‌కర్నూల్ నుంచి వనపర్తి వరకు కొత్తగా ప్రారంభించిన ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించి, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. పేజి 2లో ▶



## పుణెలో కూలిన భవనం.. శిథిలాల కింద 15 మంది!




2లో

## గణేశ్ విగ్రహాల ఎత్తు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి: సీపీ సజ్జనర్



2లో

## రేవంత్‌రెడ్డి ఆ ఒప్పందాన్ని బయటపెడితే



2లో

## తాడిపూడి ఎత్తిపోతల నుంచి నీరు విడుదల



2లో

# సంపాదకీయం

## ఈ పరిణామాలు దేనికి సంకేతం?

'అయోధ్య రామమందిరంలోని హుండీల్లో ఉన్న డబ్బును తస్కరించడంపై ఆచితూచి మాట్లాడండి. ఈ అవినీతి వ్యవహారం మొత్తం హిందూ సమాజానికి మనస్తాపం కలిగించింది. కొంతమంది తప్పుడు వ్యక్తుల మూలంగా ఇది జరిగింది. నేరస్థులను ప్రభుత్వం వదిలిపెట్టదు' అని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. రెండు రోజుల క్రితం ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ కీలక నేతల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అయోధ్య ఘటనలు బీజేపీని ఎంతగా కుదిపివేశాయో నితిన్ నబీన్ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. నిజానికి బీజేపీ ఆఫీసు బేరర్లు, కార్యవర్గ సభ్యులను నియమించడంతో పాటు కేంద్ర ప్రభుత్వంలోనూ భారీ ఎత్తున మార్పులు చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సన్నద్ధమవుతున్న తరుణంలో అయోధ్యలో దొంగతనాలు వెలుగులోకి వచ్చాయి. పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు ముందే ఈ మార్పులకు శ్రీకారం చుట్టి పార్టీకి, ప్రభుత్వానికి కొత్త రూపురేఖలు తీర్చిదిద్దేందుకు మోదీ సన్నద్ధమయ్యారు. అనేక స్థాయిల్లో కీలక చర్చలు జరిపారు. కేబినెట్ మంత్రులు, సహాయ మంత్రులతో ఆయన వేర్వేరుగా, కలిసికట్టుగా గంటల తరబడి సమీక్షా సమావేశాలు నిర్వహించారు. మార్పులు తప్పవన్న సంకేతాలనిచ్చారు. కేంద్ర ఆర్థిక మంత్రి, విద్యామంత్రి, సహా పలువురు మంత్రులకు స్థానచలనం తప్పదని సంకేతాలు రావడంతో ఆయా శాఖల నిర్వహణ సవ్యంగా లేదన్న విషయం స్పష్టమవుతోంది. ప్రధానమంత్రి ఆమోదయోగ్యత శాతం పెరుగుతోందని ఎప్పుడూ సర్టిఫికెట్లు ఇచ్చే మార్నింగ్ కన్సల్టెన్సీ సంస్థ ఈసారి మోదీకి ప్రజాదరణ 75--78శాతం నుంచి 68--70శాతానికి పడిపోయిందని చెప్పడం గమనార్హం. కనుక ప్రధానమంత్రి జాగ్రత్తపడాలనుకోవడంలో ఆశ్చర్యం లేదు. అయితే తలపెట్టిన మార్పులకు ఇది సరైన సమయం కాదనుకున్నారో, లేక అంతర్గతంగా ఏ సమస్యలు వచ్చాయో కానీ ప్రధానమంత్రి వాటిని వాయిదా వేసుకున్నట్లే కనిపిస్తోంది. తమపై వేటు తప్పదేమో అనుకున్న పలువురు మంత్రులు ప్రస్తుతానికి ఊపిరి పీల్చుకున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.

అయోధ్య ఘటనే కాదు, అనేక అంశాలపై దేశంలో ఏదో ఒక వివాదం రేగుతూనే ఉన్నది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రకటించిన ఈక్విటీ నిబంధనలపై వివాదం రగులుతోంది. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మెడికల్ ఎంట్రన్స్ పరీక్ష నీట్-- యూజీ నిర్వహణలో అక్రమాలు, వరుస పేపర్ లీకేజీలు తీవ్ర సంచలనం సృష్టించాయి. విద్యార్థుల నిరసనకు మద్దతుగా లద్దాఖ్‌కు చెందిన ప్రముఖ విద్యావేత్త, పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్

### రేవంత్‌రెడ్డి ఆ ఒప్పందాన్ని బయటపెడితే

# రాజీనామా చేస్తా

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తుమ్మిడి హట్టి పేరుతో కాంగ్రెస్ నేతలు రూ.2,328 కోట్లు తిన్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. "తుమ్మిడిహట్టిని 152 మీటర్ల ఎత్తులో నిర్మించేందుకు మహారాష్ట్ర అనుమతి ఇచ్చిందని చెప్పారు. ఒకవేళ అనుమతి ఇచ్చింది నిజమే అయితే.. రేవంత్‌రెడ్డి ఆ ఒప్పందాన్ని బయటపెట్టాలి. ఆ ఒప్పందాన్ని బయటపెడితే రాజీనామా చేస్తా. వ్యాప్కోస్‌ను చెఫ్‌తో పోలుస్తూ రేవంత్‌రెడ్డి మాట్లాడారు.. అసలు వ్యాప్కోస్‌ను తెచ్చిందే కేంద్రంలోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం. ఇప్పుడు ఆయన కూడా వ్యాప్కోస్‌నే ఆశ్రయించారు. దేవాదుల ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేయట్లేదు. నీళ్లు నింపుకొనే అవకాశం ఉన్నా ప్రభుత్వం నింపట్లేదు. వరంగల్ జిల్లాలో 90శాతం చెరువులు ఎండిపోయాయి. గురుదక్షిణ చెల్లించేందుకే రేవంత్‌రెడ్డి నీళ్లను వదులుతున్నారు. నీళ్లు ఉండి కూడా లిఫ్ట్ చేయకపోవడం నేరపూరిత నిర్లక్ష్యం. మీ నేరపూరిత నిర్లక్ష్యానికి ఉరి తీసినా తప్పు లేదు. నిన్న రేవంత్ ప్రసంగంలో సొల్లు తప్ప ఒక్క నిజం కూడా లేదు. తుమ్మిడిహట్టి నిర్మాణానికి మేం అన్ని ప్రయత్నాలు చేశాం. తుమ్మిడిహట్టి నుంచి ప్రాజెక్టును కావాలని మార్చలేదు. అక్కడ నీటి లభ్యత తక్కువగా ఉందని కేంద్రమే లేఖ రాసింది. సీఎం రేవంత్‌రెడ్డి తీరు.. దొంగే దొంగ అన్నట్టుగా ఉంది" అని హరీశ్‌రావు విమర్శించారు.

## గణేశ్ విగ్రహాల ఎత్తు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి: సీపీ సజ్జనర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: గణేశ్ విగ్రహాల ఎత్తు విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఉత్సవ సమితి నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హైదరాబాద్ సీపీ సజ్జనర్ సూచించారు. బంజారాహిల్స్ ఐసీసీసీలో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితితో సీపీ కీలక సమావేశం నిర్వహించారు.

"గతంలో విగ్రహాల ఎత్తు ఎక్కువగా ఉండటంతో కరెంట్ షాక్ తగిలి బండ్లగూడలో ఇద్దరు మృతి చెందారు. ఎత్తు కారణంగా పంజాగుట్ట పైవంతెనపై ఓ విగ్రహం ఇరుక్కుపోయింది. సురక్షితంగా ఉండేలా 15 అడుగులలోపు విగ్రహాలను తయారు చేయించుకోవాలి. విద్యుత్ తీగలు అడ్డువస్తే వాటిని కర్రలు, ప్లాస్టిక్ పైపులతో పైకి లేపే ప్రయత్నాలు చేయొద్దు. భక్తులకు ఇబ్బంది కలగకుండా నగర పోలీసులు అన్నివిధాలుగా సహకరిస్తారు" అని సజ్జనర్ అన్నారు.

# పుణెలో కూలిన భవనం..
# శిథిలాల కింద 15 మంది!

మొదటి పేజీ తరువాయి

మహారాష్ట్రను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఈ క్రమంలో పుణె జిల్లా పింప్రి-చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహణలో ఉన్న ఓ వ్యర్థాల రీసైక్లింగ్ ప్లాంటులో మూడంతస్తుల భవనం కుప్పకూలింది. శిథిలాల కింద 15 మంది ఉద్యోగులు చిక్కుకున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. రంగంలోకి దిగిన అగ్నిమాపక, విపత్తు నిర్వహణ బృందాలు.. సహాయక చర్యలు చేపట్టాయి.వారం రోజులుగా పుణె, పింప్రి-చించ్వాడ్ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల నుంచి సుమారు ఆరు వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికల నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలలను మూసివేశారు.

## ప్రభుత్వ కార్యక్రమాలకు డిజిటల్ ప్రచారం

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, జూలై 08 :**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేయాలని సమాచార, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్ (ఏపీడీసీ) కార్యాలయాన్ని మంత్రి సందర్శించి సమీక్ష నిర్వహించారు. అన్ని శాఖలు తమ కార్యక్రమాల ధృవీకరించబడిన సమాచారాన్ని సకాలంలో ఏపీడీసీతో పంచుకోవాలని, దీనివల్ల వేగంగా ప్రజలకు చేరవేయడం సాధ్యమవుతుందని తెలిపారు.

**ఇన్‌ఫ్లుయెన్సర్ల భాగస్వామ్యం**
ప్రభుత్వ సందేశాల విస్తరణ కోసం డిజిటల్ ఇన్‌ఫ్లుయెన్సర్లను ప్రభుత్వ కమ్యూనికేషన్‌లో భాగస్వాములను చేసే విధంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు విశ్వసనీయమైన సమాచారం అందించేందుకు పోలీసు శాఖ ధృవీకరించిన వివరాలను ఏపీడీసీతో సమన్వయం చేసుకునే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. సోషల్ మీడియా వేదికల కోసం నాణ్యమైన కంటెంట్ రూపొందించేందుకు ప్రత్యేక కంటెంట్ క్రియేటర్లను నియమించాలన్నారు.

**రీల్స్, షార్ట్ వీడియోల కంటెంట్**
ప్రజల్లో అధిక ఆదరణ పొందుతున్న రీల్స్, షార్ట్-ఫామ్ వీడియో కంటెంట్ ప్రభుత్వ డిజిటల్ ప్రచారంలో కీలక భాగంగా ఉండేలా చూడాలని మంత్రి సూచించారు. ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్‌బుక్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సోషల్ మీడియా యూనిట్లను పూర్తిస్థాయిలో క్రియాశీలం చేసి, గ్రామస్థాయి వరకు ప్రభుత్వ కార్యక్రమాలను చేరవేయాలని తెలిపారు. ఈ సమీక్షలో ఏపీడీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాణి సుష్మిత, ఐపీఆర్ స్పెషల్ ఆఫీసర్ శేషుకుమార్ పాల్గొన్నారు.

# ఆలయాలపై అసత్య ప్రచారాలు వద్దు

మొదటి పేజీ తరువాయి

**అమరావతి, జూలై 08 :**
దేవుడిపై భక్తిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం, ఆలయాలపై అసత్య ప్రచారాలు చేస్తూ భక్తుల విశ్వాసాలను దెబ్బతీయడం అత్యంత బాధ్యతారాహిత్యమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు. సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. దేవాదాయ శాఖ లక్ష్యం ఆదాయం కాదని, ధర్మ పరిరక్షణేనని స్పష్టం చేశారు. అసంపూర్ణ గణాంకాలతో కొందరు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, రాష్ట్రంలోని 22 ప్రధాన దేవాలయాల ఆదాయం 2023-24లో రూ.1,379 కోట్లు ఉంటే, 2025-26 నాటికి రూ.1,503 కోట్లకు పెరిగిందని వెల్లడించారు.

**విస్తృతంగా అన్నప్రసాద సేవలు**
ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 111 ఆలయాల్లో అన్నప్రసాద వితరణ జరుగుతోందని మంత్రి తెలిపారు. దీని కోసం ప్రభుత్వం ఏడాదికి రూ.84 కోట్లు వెచ్చిస్తోందని, త్వరలోనే మరో 59 ఆలయాలకు ఈ సేవలను విస్తరించనున్నట్లు ప్రకటించారు. హుండీ లెక్కింపును సీసీటీవీ పర్యవేక్షణలో పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, దాదాపు 70 శాతం మంది భక్తులు ఆన్‌లైన్ ద్వారా డిజిటల్ సేవలను వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు.

**ఆలయాల అభివృద్ధి పనులు**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత పెండింగ్ పనుల్లో 282 పనులను వేగంగా పూర్తి చేసిందని మంత్రి వివరించారు. అదనంగా 659 దేవాలయాలకు రూ.789.92 కోట్లతో అభివృద్ధి పనులను మంజూరు చేశామన్నారు. 2027 గోదావరి పుష్కరాల కోసం 276 దేవాలయాలను రూ.87.03 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, టీటీడీ సహకారంతో రూ.750 కోట్లతో ప్రతి గ్రామంలో ఆలయం లేదా భజన మందిరం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ సలహాదారులు సీతారామాంజనేయ ప్రసాద్, కమిషనర్ రామచంద్రమోహన్ పాల్గొన్నారు.

### శ్రీవారి భక్తులకు సూచన..

## ఈ తేదీల్లో వీఐపీ బ్రేక్ దర్శనం రద్దు

మొదటి పేజీ తరువాయి

తిరుమల: తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు సూచన. జులై నుంచి సెప్టెంబర్ మధ్య పలు తేదీల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలను తితిదే (ఋణ) రద్దు చేసింది. వివిధ పర్వదినాలు, ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నిర్ణయం తీసుకుంది. భక్తులు దీన్ని దృష్టిలో ఉంచుకుని తిరుమల యాత్రకు ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులు సూచించారు. ఈ మేరకు తితిదే ఓ ప్రకటన విడుదల చేసింది. ఆయా తేదీలకు ముందురోజు తిరుమలలో ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ సిఫార్సు లేఖలు స్వీకరించబోమని తెలిపింది.

**వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దయిన తేదీలు, కారణాలివే..**

జులై 14- కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం
జులై 17- ఆణివార ఆస్థానం
జులై 19- శ్రీ ఆండవన్ ఆశ్రమ స్వామీజీకి పెద్ద మర్యాద
జులై 29- జీయర్ స్వాముల చాతుర్మాస సంకల్పం
ఆగస్ట్ 22- పవిత్రోత్సవాలకు అంకురార్పణ
ఆగస్ట్ 24- పవిత్రోత్సవాల రెండోరోజు సందర్భంగా పవిత్రాల సమర్పణ
సెప్టెంబర్ 8- శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం
సెప్టెంబర్ 14- శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ
సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు

## ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్దిలో ముందడుగు

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని కూడా మంత్రులు ప్రారంభించారు. అనంతరం ఉయ్యాలవాడ బీసీ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించి, అక్కడి వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, టీజీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషకరమని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహాలక్ష్మి పథకం అమలుతో ఇప్పటివరకు 320 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించి, సుమారు రూ.11,371 కోట్ల మేర ప్రయాణ ఖర్చును ఆదా చేసుకున్నారని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికులు 55 రోజులపాటు సమ్మె చేయాల్సిన పరిస్థితులు ఏర్పడి, పలువురు ఆత్మహత్యలకు పాల్పడిన దురదృష్టకర పరిస్థితులను రాష్ట్రం చూసిందన్నారు. అయితే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం కేవలం మూడు రోజుల్లో కార్మికుల సమస్యలను పరిష్కరించిందని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ముందుకు సాగుతోందన్నారు. గత పదేళ్లలో ఒక్క కొత్త బస్సును కూడా కొనుగోలు చేయలేదని, ఒక్క ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ఆర్టీసీని ఆపరేషనల్ నష్టాల నుంచి లాభాల దిశగా తీసుకువచ్చామని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీని అమలు చేయడంతో పాటు బాండ్లు, డీఏలు విడుదల చేశామని, కారుణ్య నియామకాలు చేపట్టి కొత్త ఉద్యోగాల భర్తీ ప్రారంభించామని చెప్పారు. కొత్త బస్సుల కొనుగోలు కూడా కొనసాగుతోందన్నారు. గతంలో విధుల నుంచి తొలగించబడిన ఉద్యోగులను తిరిగి సేవల్లోకి తీసుకున్నామని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 10 వేల ఆర్టీసీ బస్సులు ప్రతిరోజూ సుమారు 30 లక్షల కిలోమీటర్లు ప్రయాణిస్తూ 65 లక్షల మంది ప్రయాణికులకు సేవలందిస్తున్నాయని మంత్రి వివరించారు. హైదరాబాద్ నగరంలో కొత్తగా 375 రూట్లలో బస్సులు నడుపుతూ ప్రతిరోజూ అదనంగా 7 లక్షల మంది ప్రయాణికులకు సేవలు అందిస్తున్నామని, అవసరమున్న ప్రాంతాల్లో మరిన్ని సర్వీసులు ప్రారంభిస్తామని తెలిపారు.

# హాస్టళ్లు, గురుకులాలకు 10 శాతం డైట్ ఛార్జీల పెంపు



మొదటి పేజీ తరువాయి

**కార్పొరేట్ స్థాయిలో గురుకులాలు**
రాష్ట్రంలో ఇకపై హాస్టళ్ల స్థానంలో పెద్ద ఎత్తున గురుకులాల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కార్పొరేట్ సంస్థలకు ధీటుగా తీర్చిదిద్దాలని, రెసిడెన్షియల్ స్కూళ్లలో నెట్‌జీరో విధానం, బయో డైవర్సిటీ పార్కుల తరహా నిర్వహణ ఉండాలని పేర్కొన్నారు. ఇందుకోసం రూ.100 కోట్లతో మెయింటెనెన్స్ గ్రాంట్ కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.

**పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ**
గురుకులాల్లో చదివే ఇంటర్ విద్యార్థులను ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధం చేసేలా ప్రత్యేక శిక్షణ కేంద్రాలను పైలట్ ప్రాజెక్ట్ కింద ప్రారంభించాలని సీఎం సూచించారు. ఉత్తమ ఉపాధ్యాయులతో నాణ్యమైన శిక్షణ ఇవ్వాలన్నారు. ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలను మ్యాపింగ్ చేసి పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థుల నైపుణ్యాలను పెంచాలని పేర్కొన్నారు.

**మౌలిక వసతులు మరియు వైద్య సేవలు**
హాస్టళ్లు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించేందుకు ప్రత్యేక వైద్య విభాగాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. పూర్వ విద్యార్థుల నెట్‌వర్కింగ్‌ను బలోపేతం చేయడంతో పాటు, ఎన్ఆర్ఐలు వసతిగృహాలను దత్తత తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. స్వచ్ఛందంగా విద్యా, వైద్య సేవలు అందించే వారికి అవకాశం కల్పించాలని సూచించారు.

**జీవనోపాధి మెరుగుదలే లక్ష్యం**
పేద, బలహీన వర్గాలకు కేవలం సంక్షేమం అందించడమే కాకుండా, మెప్మా, డ్వాక్రా మరియు పీ4 విధానాల ద్వారా వారి ఆదాయ మార్గాలను మెరుగుపరచాలని సీఎం పేర్కొన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, పాడి పరిశ్రమ రంగాల ద్వారా లబ్ధి చేకూర్చాలన్నారు. వివిధ కుల కార్పొరేషన్ల బైలాస్ మార్పును పరిశీలించాలని, బ్రాహ్మణ కార్పొరేషన్ తరహా విధానాలను మిగిలిన కార్పొరేషన్లు అవలంబించేలా చూడాలని తెలిపారు.

**సమీక్షలో మంత్రులు, అధికారులు**
సమీక్షలో అధికారులు మాట్లాడుతూ విద్యార్థుల హోం సిక్ నివారణకు తల్లిదండ్రులతో మాట్లాడే స్మార్ట్ కార్డ్ టెలిఫోన్ వ్యవస్థ తెచ్చామని తెలిపారు. సాస్కీ కింద రూ.120 కోట్లతో ఆర్వో ప్లాంట్లు, టాయిలెట్ల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు డీబీవీ స్వామి, సవిత, సంధ్యారాణి, ఎన్ఎండీ ఫరూక్, మైనార్టీ సంక్షేమ సలహాదారు మహ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

### కనీస మద్దతు ధరకు

# పొగాకు కొనాల్సిందే

మొదటి పేజీ తరువాయి

ఇండెంట్ ఇచ్చి కొనుగోలు చేయకుండా ప్రభుత్వానికి సహకరించకపోతే సహించేది లేదని, మద్దతు ధర కిలోకు రూ.200 తగ్గకుండా కొనుగోళ్లు జరపాలని స్పష్టం చేశారు.

**కంపెనీల నిర్లక్ష్యంపై ఆగ్రహం**
ప్రముఖ తయారీ కంపెనీలైన ఐటీసీ, గాడ్‌ఫ్రే ఫిలిప్స్, వీఎస్టీ ఇండస్ట్రీస్ 95.50 మిలియన్ కేజీల పంట కొనుగోళ్లకు ఇండెంట్ ఇచ్చి, ఇప్పటివరకు కేవలం 17.6 మిలియన్ కేజీలే కొనడాన్ని ముఖ్యమంత్రి తప్పుబట్టారు. ఈ సీజన్‌లో ఐదోసారి సమీక్షించాల్సి రావడం కంపెనీల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

**ఇండెంట్‌కు మించిన సాగు**
రైతులు డిమాండ్‌కు మించి పొగాకు సాగు చేయడం వల్లే ధర తగ్గిందని కంపెనీల ప్రతినిధులు సీఎంకు వివరించారు. కంపెనీలు 142 మిలియన్ కేజీలకు ఇండెంట్ ఇవ్వగా, రైతులు 232 మిలియన్ కేజీల ఉత్పత్తి చేశారని అధికారులు తెలిపారు. దీనివల్ల ధర పతనం జరిగిందని, అయినా కొనుగోళ్లు కొనసాగిస్తామని కంపెనీలు వెల్లడించాయి.

**సమీక్షలో పాల్గొన్న ప్రముఖులు**
ఈ కీలక సమీక్షా సమావేశంలో మంత్రులు అచ్చెన్నాయుడు, ఆనం రామనారాయణ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయ స్వామి, ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తాడిపూడి ఎత్తిపోతల నుంచి నీరు విడుదల

మొదటి పేజీ తరువాయి

తాళ్లపూడి: మండలంలోని తాడిపూడి ఎత్తిపోతల పథకం నుంచి జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు బుధవారం సాగునీరు విడుదల చేశారు. ముందుగా వేదపండితులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం స్టేజ్-1 మోటారుపంపు వద్ద మంత్రితో పాటు కొవ్వూరు, గోపాలపురం ఎమ్మెల్యేలు ముప్పిడి వెంకటేశ్వరరావు మద్దిపాటి వెంకటరాజులు ప్రత్యేక పూజలు చేశారు. గోదావరి నదికి పసుపు, కుంకుమ, పుష్పాలతో పూజలు చేసి గోదావరికి హారతులు ఇచ్చారు. మంత్రి రామానాయుడు మోటార్ స్విచ్ ఆన్ చేసి గోదావరి నీరును విడుదల చేశారు. పథకం పరిస్థితిని ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా అధికార ప్రతినిధి పరమేశ్వరరావు, డీఈ రమేషానాయుడు, అప్పారావు, ఇతర శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఎప్పుడైనా వార్ వన్ సైడే

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికల వచ్చినా వార్ వన్ సైడేనని మళ్ళీ అధికారంలోకి వచ్చేది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో జరిగిన అన్నిఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడంతో పాటు, ప్రజా ప్రభుత్వానికి ప్రజల దీవెనలు అందించారన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం ర్యాలంపాడు గ్రామంలో జరిగిన సామూహిక ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు మరియు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో సహచర మంత్రి వాకిటి శ్రీహరి , ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేసుకున్న లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపి వారికి ఆత్మీయ చిరు కానుకలను అందించడం జరిగింది. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత మంజూరు పత్రాలను లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. గద్వాల జిల్లా ప్రజలు చూపించిన అభిమానం మరువలేనిదన్నారు. పేదల ఆత్మ గౌరవానికి చిహ్నం ఇందిరమ్మ ఇండ్లు. దశాబ్దాల పేదల సొంతింటి కలను ప్రజా ప్రభుత్వంలో సాకారం చేస్తోంది. కుల, మత, రాజకీయాలకతీతంగా పేదలైతే అయితే చాలు ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. జూరాల, నెట్టంపాడు ముంపు భూ నిర్వాసితులకు కూడ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం. రెవెన్యూ శాఖ పరిధిలోని గద్వాల జిల్లా కావాల్సిన ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాలను కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం.పేదల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే ప్రజాప్రభుత్వం అని మంత్రి తెలిపారు.

# మీసేవ కేంద్రాల్లో నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి: అదనపు కలెక్టర్ వేణుగోపాల్.

**జనసముద్రం న్యూస్ జూలై 8**
**బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**

మీసేవ కేంద్రాల ద్వారా ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన సేవలు అందించాలంటే ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ప్రతి కేంద్రంలో కచ్చితంగా అమలు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఆదేశించారు.బుధవారం బూర్గంపాడు మండల తహసీల్దార్ కార్యాలయంలో మీసేవ కేంద్రాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో పాటు తహసీల్దార్ ప్రసాద్ , మండలంలోని గ్రామ పంచాయతీ అధికారులు (జీపీఓలు), రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్ఐలు), మీసేవ కేంద్రాల వీఎల్ఈలు, ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు , జిల్లా మేనేజర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు. అనంతరం భద్రాచలం మండలంలో కూడా ఇదే అంశాలపై తహసీల్దార్, జీపీఓలు, ఆర్ఐలు, మీసేవ కేంద్రాల వీఎల్ఈలు, ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్, జిల్లా మేనేజర్ కృష్ణమూర్తితో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా



అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మీసేవ కేంద్రాలు నిర్ణయించిన పని వేళలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. దరఖాస్తుదారుల నుంచి అవసరం లేని భౌతిక పత్రాలను మండల రెవెన్యూ కార్యాలయాలు కోరకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ రసీదుల విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, కాగితపు రసీదులకు బదులుగా దరఖాస్తుదారుల మొబైల్‌కు రసీదు సందేశం పంపించి, అవసరమైతే ఈ–ప్రింట్ సౌకర్యాన్ని కల్పించాలని తెలిపారు.ప్రభుత్వం నిర్ణయించిన సేవా రుసుములకు మించి ఎట్టి పరిస్థితుల్లోనూ అదనపు మొత్తాలు వసూలు చేయరాదని హెచ్చరించారు. దరఖాస్తులకు సంబంధించిన చెల్లుబాటు అయ్యే పత్రాలను మాత్రమే



అప్లోడ్ చేయాలని, ప్రతి పత్రాన్ని స్పష్టంగా స్కాన్ చేసి నాణ్యతతో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రతి మీసేవ కేంద్రంలో రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ప్రజలు ప్రభుత్వ సేవల కోసం మీసేవ కేంద్రాలను ఆశ్రయిస్తారని, వారితో మర్యాదపూర్వకంగా, గౌరవప్రదంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారదర్శకత, బాధ్యతతో సేవలు అందించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తెలిపారు.ఈ సమావేశాల్లో తహసీల్దార్లు, గ్రామ పంచాయతీ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, మీసేవ కేంద్రాల వీఎల్ఈలు, ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వర రావు , జిల్లా మేనేజర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి
## -- కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన వ్యవసాయ కార్మిక సంఘం

**ఎల్కతుర్తి జులై 08(జనసముద్రం)**

అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు తగ్గిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్రే లక్ష్మణ్ డిమాండ్ చేశారు.ఎల్కతుర్తిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోందని విమర్శించారు.పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని, వెంటనే ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు.అదేవిధంగా



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకురావడం వల్ల గ్రామీణ కూలీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. గతంలో ఈ పథకానికి కేంద్రం అధిక నిధులు కేటాయించేదని, ప్రస్తుతం నిధుల భారం రాష్ట్ర ప్రభుత్వాలపై పడటంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనుల అమలులో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనలను ఉపసంహరించుకుని మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధి హామీ పథకంలో పనిచేసే ప్రతి కూలీకి కొలతలతో సంబంధం లేకుండా రోజుకు రూ.700 వేతనం చెల్లించాలని, పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ ఎల్కతుర్తి మండల కార్యదర్శి శనిగరపు రాజ్‌కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జూపాక రవీందర్, నాయకులు ఎర్ర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కాంగ్రెస్ మండల, మున్సిపల్ అధ్యక్షులకు ఘన సన్మానం

- **మున్సిపాలిటీచైర్మన్ పత్య నాయక్**

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

ఆమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్. మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి.ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బలోపేతం అవుతుందని అదేవిధంగా ఆమనగల్ మున్సిపాలిటీ మండల్ లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పత్యనాయక్ చెప్పడం జరిగింది అదేవిధంగా రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. ఆధ్వర్యంలో పార్టీని అందరం కలిసి పటిష్టం చేయవలసిన అవసరం ఉందని చెప్పడం జరిగింది. అదే విధంగా నూతనంగా నియమితులైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి



శివలింగంను.పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి నూతన అధ్యక్షులు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ. మాజీ జెడ్పిటిసి శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి.డిసిసి కార్యదర్శి మానయ్యా. కౌన్సిలర్ అనిత. శ్రీనివాస్ రెడ్డి.కో ఆప్షన్ సభ్యుడు ఖాదర్. డైరెక్టర్ శ్రీశైలం.మాజీ మండల అధ్యక్షుడు జగన్.మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు. మాజీ ఎంపీపీ అనిత విజయ్. కొండల్ రెడ్డి. ఖాదర్. సర్పంచ్ ప్రశాంతి రవి. ఉప సర్పంచ్ సురేష్ నాయక్.బలరాం ఎంగల్ ప్రసాద్ కృష్ణ నాయక్ పూసల సత్యం శివాజీ మైసయ్య రాజ్య నాయక్ ఒగ్గు మహేష్ ఆనంద నాయక్ బలరాం మంగళపల్లి జగన్ రాజు. యూత్ కాంగ్రెస్ శ్రీకాంత్. ఎన్ఎస్ఐ ఫరీద్.మల్లేష్ నాయక్. శ్రీధర్. నాయక్.మహేష్ నాజర్. ఫిరోజ్ .శీను నాయక్.బొబ్బిలి. గౌస్. సురేష్. అంజత్. పూసల పరమేష్. తోట శీను. పూసల వెంకటేష్. కాంగ్రెస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జన జగరణ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 8**

మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం ముందు ఈ రోజు టి ఎస్ సి పి ఎస్ ఈ యు ఉద్యోగ ఉపాధ్యాయులు మహబూబాబాద్ జిల్లా న్యాయస్థానం ముందు పాత పెన్షన్ విధానము అమలు చేయడం కొరకు ఈ నెల 11 న ప్రారంభమయ్యే జన జాగరణ యాత్ర గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగినది కార్యక్రమంలో న్యాయ శాఖ ఉద్యోగుల గ అధ్యక్షుడు పోలేపల్లి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి బి.అనిత అసోసియేట్ ప్రెసిడెంట్ అహ్మద్ ఖాన్ ఉపాధ్యక్షులు



నిరీక్షణ, కోశాధికారి వీరు నాయక్ వీరలక్ష్మి, రుచిత సీనియర్ సూపరింటెండెంట్ సంతోష్ కుమార్ డోలి అనిల్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ ఎంజీ రెడ్డి రజిత సిపిఎస్ రాష్ట్ర కార్యదర్శులు ముబీన్ అహ్మద్ ఆవు నూరి రవి, వి. ఎం. డి.రఫీ జిల్లా కార్యదర్శి లక్ష్మీకాంత్, జేఏసీ నాయకులు మైసా రోహిత్ తదితరులు పాల్గొన్నారు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముబిన్ అహ్మద్ మాట్లాడుతూ శాపంగా మారిన సిపిఎస్ విధానం పట్ల పదవి విరమణ తర్వాత ఉద్యోగులకు ఆర్థిక ఆరోగ్య భద్రత లేకుండా పోతుందని ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన మాట ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని అమలుపరిచి ఉద్యోగులకు ఆదుకోవాలని డిమాండ్ చేసినారు ఈ నెల 11 జూలై నుండి 31 జులై వరకు జరిగే జన జాగరణ యాత్రను అన్ని జిల్లాల

## వైఎస్సార్ ఆశయాల సాధనే నిజమైన నివాళి

- **మండల అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

ఆమనగల్లులో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలుమాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఆమనగల్లు పట్టణ కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి



నివాళులర్పించి కేక్ చేసి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్ అని కొనియాడారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, నిరుపేదల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో

మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ మాజీ జెడ్పిటిసి శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి డిసిసి కార్యదర్శి మానయ్యా కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి కో ఆప్షన్ సభ్యుడు ఖాదర్ డైరెక్టర్ శ్రీశైలం మాజీ మండల అధ్యక్షుడు జగన్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు మాజీ ఎంపీపీ అనిత విజయ్ కొండల్ రెడ్డి ఖాదర్ సర్పంచ్ ప్రశాంతి రవి ఉప సర్పంచ్ సురేష్ నాయక్ బలరాం ఎంగల్ ప్రసాద్. కృష్ణ నాయక్. పూసల సత్యం. శివాజీ మైసయ్య రాజ్య నాయక్ ఒగ్గు మహేష్ ఆనంద నాయక్ బలరాం మంగళపల్లి జగన్ రాజు యూత్ కాంగ్రెస్ శ్రీకాంత్ ఎంఎస్సీ ఫరీద్ మల్లేష్ నాయక్ శ్రీధర్ నాయక్ మహేష్ నాజర్ ఫిరోజ్ శీను నాయక్ బొబ్బిలి గౌస్ సురేష్ అంజత్ పూసల పరమేష్ తోట శీను కాంగ్రెస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన్నారం మండలంలో రోడ్డు విస్తరణ డివైడర్లు సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఖానాపూర్ కాన్స్టెన్సీ ఇంచార్జ్**



జులై 8 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులను తక్షణమే చేపట్టి ప్రజల భద్రత కోసం డివైడర్లు ఏర్పాటు చేయాలని అలాగే ప్రధాన రహదారిపై సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పేరం శ్రీనివాస్ డిమాండ్ చేశారు
మండల కేంద్రంలో రోజురోజుకూ వాహనాల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు వెడల్పు అత్యవసరమని ఆయన పేర్కొన్నారు రాత్రి వేళల్లో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడకుండా సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులను కోరారు ఈ సమావేశంలో పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు

## జూపల్లి ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు
- సేవా కార్యక్రమాలతో ప్రత్యేక ఆకర్షణ
- భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు

**జనసముద్రంన్యూస్ అశ్వారావుపేట**

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జన్మదిన వేడుకలను మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ జూపల్లి రమేష్ బాబు ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని ఆయన నివాసంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిత్రపటంశీ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పట్టణమంతా జన్మదిన శుభాకాంక్షల ఫ్లెక్సీలతో సందడి నెలకొంది. జూపల్లి రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.జన్మదిన వేడుకల సందర్భంగా పాలు, పండ్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించి సామాజిక బాధ్యతను చాటుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ వైస్



చైర్‌పర్సన్ జూపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నియోజకవర్గ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాంటి ప్రజానాయకుడి జన్మదినాన్ని కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేయడం ఆనందదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, యువ నాయకులు జూపల్లి ,ప్రమోద్, చిన్నంశెట్టి సత్యనారాయణ,బండి చెన్నారెడ్డి, తాడేపల్లి రవి, హరిబాబు, ఫణి, శ్రీను, అల్లాడి రామారావు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వివిధ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**వెల్దండ,జూలై,09 (జనసముద్రం న్యూస్)**

వెల్దండ మండల కేంద్రంలో రైతు భరోసా నిధులు జమ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరి కిషన్ నాయక్,డీసిసి అధ్యక్షులు భూపతిరెడ్డి, డీసీసీ కార్యదర్శి మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత రెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతని ఇస్తుందని పేర్కొన్నారు. రైతు భరోసా నిధులు వానాకాలం పంటల పెట్టుబడి సాగుకింద దాదాపు రూ.9వేల కోట్ల నిధులను దశలవారీగా రైతుల ఖాతాలో జమ చేయడం అన్నదాతలు హర్షించదగ్గ శుభ పరిణామం అని అన్నారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ, ఉచిత విద్యుత్



రైతులకిచ్చిన ప్రతీహామీని కాంగ్రెస్ ప్రభుత్వం దశల వారీగా అమలు చేస్తుందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్,ఉప సర్పంచ్ బస్సమోని శ్రీను ముదిరాజ్,జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, సర్పంచులు గన్యా నాయక్, శ్రీను నాయక్,మమత లక్ష్మణ స్వామి, వార్డు సభ్యులు గుద్దేటి కిష్టాల్, ముదిగొండ రమేష్,వాణి పురుషోత్తం చారి, సీనియర్ నాయకులు చిమ్ముల తిరుపతిరెడ్డి, కృష్ణ ముదిరాజ్,ఎండీ రషీద్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డోర్నకల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ

- **గ్రామస్థాయిలో సైబర్ నేరాలపై అవగాహన పెంచాలి.ఎస్పీ డా" శబరీష్, ఐపీఎస్**

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 8**






మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా" శబరిష్ బుధవారం డోర్నకల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ నిర్వహణ, పెండింగ్ కేసుల పురోగతి, రికార్డుల నిర్వహణ, రిసెప్షన్, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా స్టేషన్‌లోని పెండింగ్ కేసుల వివరాలను సమీక్షించి దర్యాప్తు వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు సత్వర న్యాయం అందేలా ప్రతి కేసును బాధ్యతాయుతంగా విచారించాలని సూచించారు.స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి, వారి సమస్యలను ఓర్పుతో విని చట్టపరమైన పరిష్కారం చూపాలని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పోలీసింగ్ ఉండాలని, ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండే సేవా దృక్పథంతో విధులు నిర్వహించాలని సూచించారు.ప్రతి కేసు,ఎఫ్ఐఆర్, దర్యాప్తు పురోగతి, స్టేషన్ దినచర్యలు, ఇతర ఆన్‌లైన్ రికార్డులను ఎప్పటికప్పుడు 100 శాతం నమోదు చేయాలని, ఎలాంటి పెండింగ్ ఉండరాదని స్పష్టం చేశారు.విధుల పట్ల నిర్లక్ష్యం, కేసుల దర్యాప్తులో జాప్యం, ఆన్‌లైన్ అప్‌డేట్లలో ఆలస్యం, ప్రజలతో అమర్యాదకరంగా ప్రవర్తించడం వంటి అంశాలను ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు. ప్రతి అధికారి, ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రిని కలిసిన తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 8**

తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా నియామకై మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని మహిళా కమిషన్ చైర్ పర్సన్ శ్గద్వాల విజయలక్ష్మితో మర్యాద పూర్వకంగా కలిసి తన నియమకానికి సహకరించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు నూనవత్ రాధ ఆమె వెంట మహిళా కమిషన్ సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి,

**• మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 8, 2026:**
ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జన్నారం మండలం అక్కపల్లిగూడ గ్రామంలోని మండల పరిషత్ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాలను జన్నారం మండల తహసిల్దార్ బక్కయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమర్ షరీఫ్ లతో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న బోధనా తీరు, రిజిస్టర్లు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పొనకల్ గ్రామంలోని భవిత వనరుల కేంద్రం, మండల పరిషత్ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, మూత్రశాలలు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి





వంటశాల, ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కవ్వాల్ గ్రామంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, పరిసరాలు పరిశీలించి విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఓ.పి. రిజిస్టర్, వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలు పరిశీలించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణీలు, ప్రజల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి, ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై సమీక్షించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 24వ తేదీ లోగా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులకు మంజూరైన ఇండ్లు నిర్మాణం త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు.అనంతరం దండేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, ఓ.పి. సేవలు, ప్రతిరోజు ఆసుపత్రికి వస్తున్న ప్రజల వివరాలను పరిశీలించారు. గర్భిణులు ఆసుపత్రులలోనే ప్రసవాలు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న ప్రసవాల వివరాలను సేకరించి పోర్టల్ లో నమోదు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, నీటిని కాచి చల్లార్చి వడపోసి తాగే విధంగా ప్రజలకు సూచించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చే ప్రజలలో వ్యాప్తి చెందుతున్న వ్యాధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహానేతను మరిచిన కాంగ్రెస్... ఎల్కతుర్తిలో జయంతికి నోచని వైఎస్ఆర్!

**ఎల్కతుర్తి, జూలై 8(జనసముద్రం)**
ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే నాయకులను చరిత్ర ఎన్నటికీ మరచిపోదు.అలాంటి మహానేతల్లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఒకరు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించి, సంక్షేమ పథకాలతో కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన వైఎస్ఆర్ సేవలను నేటికీ ప్రజలు కృతజ్ఞతతో స్మరించుకుంటున్నారు.ఆయన జన్మదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఘనంగా నివాళులర్పించగా, హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో మాత్రం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకపోవడం చర్చనీయాంశంగా మారింది.వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి వచ్చింది. అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలు వేలాది మంది ప్రాణాలను కాపాడాయి. రూపాయి కిలో బియ్యం, రైతులకు ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలతో ఆయన పాలన ప్రజల మన్ననలు పొందింది.అందుకే వైఎస్ఆర్‌ను సంక్షేమ పాలనకు చిరునామాగా ఇప్పటికీ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు వైఎస్ఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు.అయితే మూడు జిల్లాలకు కేంద్ర బిందువుగా పేరుగాంచిన ఎల్కతుర్తి మండలంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎలాంటి జయంతి కార్యక్రమాలు జరగకపోవడం స్థానికంగా విమర్శలకు



దారితీసింది.రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలోనే కాంగ్రెస్ నాయకులు తమ పార్టీకి బలమైన గుర్తింపు తీసుకొచ్చిన మహానేత జయంతిని విస్మరించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. పార్టీ కోసం జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిని స్మరించడంలో కూడా నిర్లక్ష్యం ఎందుకు ప్రదర్శించారనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి."పార్టీకి పునాది బలపరిచిన నాయకుడిని స్మరించడానికి కూడా సమయం దొరకలేదా? జయంతి నిర్వహించలేని నాయకులు ప్రజల సమస్యలను ఎలా గుర్తిస్తారు?" అంటూ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నట్లు స్థానికంగా చర్చ సాగుతోంది. ప్రజా సంఘాలు, దళిత సంఘాల ప్రతినిధులు కూడా కాంగ్రెస్ నాయకుల నిర్లక్ష్య వైఖరిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.రాజకీయాల్లో పదవులు, ప్రోటోకాల్‌లు, సమీకరణాలు మారుతూ ఉంటాయి. కానీ ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిన మహానేతలను గౌరవించడం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ముఖ్యంగా వైఎస్ఆర్ పేరు చెప్పుకుని రాజకీయంగా ఎదిగిన నాయకులు ఆయన జయంతి రోజున కనీసం నివాళులర్పించకపోవడం పార్టీ కార్యకర్తల్లోనూ నిరాశ కలిగించినట్లు తెలుస్తోంది.రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన నాయకులను విస్మరించడం వల్ల ప్రజల్లో తప్పు సంకేతాలు వెళ్లే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న మహానేతలను మరచిపోయే నాయకులను ప్రజలు కూడా కాలక్రమంలో మరచిపోతారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.మహానేతలను గౌరవించడం రాజకీయ కార్యక్రమం మాత్రమే కాదు, ప్రజల మనోభావాలను గౌరవించడం కూడా అనే విషయాన్ని ఎల్కతుర్తి కాంగ్రెస్ నాయకత్వం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికంగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# దాతలచే విద్యార్థులకు విద్యా సామాగ్రి, క్రీడా సామాగ్రి పంపిణీ

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 8**
బలపాల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు తేలుకుంట్ల సునీత అభ్యర్థన మేరకు దాతల సహకారంతో విద్యార్థులకు విద్యా సామాగ్రి,క్రీడా సామాగ్రి పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని 80 మంది విద్యార్థులకు రూ.10,000 విలువ గల నోట్‌బుక్స్, రైటింగ్ ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు, క్రేయాన్స్ తదితర విద్యా సామాగ్రిని ఐలి సుధాకర్ గౌడ్ -- రాజేశ్వరి దంపతులు అందజేశారు. అలాగే విద్యార్థుల శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు ఖమ్మం వాస్తవ్యులు డాక్టర్ షేక్ జాఫర్ రూ.5,000 విలువైన క్రీడా సామాగ్రిని అందించారు.ఇదే కార్యక్రమంలో గతంలో విద్యార్థులకు



మొక్కలను పంపిణీ చేసిన రిటైర్డ్ పీజీ హెచ్ఎం పోతబోయిన ముత్తయ్య 20 స్కూల్ బ్యాగులను అందజేశారు.ఈ సందర్భంగా ఐలి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ సహకారం పాఠశాలకు కొనసాగుతుందని, అందజేసిన విద్యా సామాగ్రిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.డాక్టర్ షేక్ జాఫర్ మాట్లాడుతూ, తాము కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నామని, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని విద్యార్థులకు సూచించారు.ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని,భవిష్యత్తులో కూడా తమ సహకారం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం దాతలను పుష్పగుచ్ఛాలు,శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎమ్మార్వో దేవులపల్లి ఏకాంబరావు,ఉప సర్పంచ్ పిట్టల వెంకన్న, ఏఏపీసీ చైర్మన్ చెరుకుపల్లి పద్మ, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు తిరువేంకటాచార్యులు, ఉపాధ్యాయులు జ్యోతి, వినోద్ కుమార్, రామారావు, తల్లిదండ్రులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటు అమూల్యం -- ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియకు జనసైనికులు పూర్తిస్థాయిలో సహకరించాలి

**•అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు చిట్టం మురళి పిలుపు**

**అనంతగిరి జనసముద్రం న్యూస్ :జులై 9**
అనంతగిరి, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు వెన్నెముక వంటిదని, ప్రతి ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తి కలిగి ఉంటుందని అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు చిట్టం మురళి అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం, ఎన్నికల అధికారులు చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ విజయవంతం కావాలంటే ప్రతి గ్రామంలోని జనసేన నాయకులు, జనసైనికులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
మండలంలోని ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాలని, అలాగే మరణించిన వారి పేర్లు, ద్వంద్వ నమోదులు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి వివరాలను సంబంధిత అధికారులకు తెలియజేయడం ప్రతి బాధ్యతగల పౌరుడి కర్తవ్యమని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పాక్షికంగా సాగేందుకు



అధికారులు చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని కోరారు.
పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు, బూత్ లెవల్ అధికారులు (బీూలు), మండల అధికారులు గ్రామాల వారీగా నిర్వహిస్తున్న సర్వేలు, ధృవీకరణ కార్యక్రమాలకు జనసేన నాయకులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, ఎవరూ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.
ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైన హక్కు అని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడటం సమాజం మొత్తానికి చెందిన బాధ్యత అని చిట్టం మురళి తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు ఎన్నికల సంఘం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.
అనంతగిరి మండలంలోని ప్రతి గ్రామంలో జనసేన శ్రేణులు ప్రజలకు అవసరమైన సూచనలు అందిస్తూ, అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఓటు విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయడమే నిజమైన ప్రజాస్వామ్య సేవ అని ఆయన పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యాబోధనకు కృషి,





**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఽ జిల్లా విద్యాశాఖ అధికారి పి. చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 8, 2026:**
ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఽ జిల్లా విద్యాశాఖ అధికారి పి. చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది వేయడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ఎప్పటికప్పుడు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఆధునిక బోధనా పద్ధతులను అనుసరించాలని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థిగా ఉంటూ తన విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, తరగతి గదిలో విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించే విధంగా బోధన సాగించాలని సూచించారు. విద్యార్థులు కొత్త విషయాలు, ఆవిష్కరణలు, పరిశోధనల పట్ల ఆసక్తి కనబరిచేలా ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కో-ఆర్డినేటర్ జంబోజు సత్తయ్య, సెక్టోరియల్ అధికారులు భరత్ కుమార్, కృష్ణమూర్తి, జిల్లా సైన్స్ అధికారి రాజగోపాల్, ప్రధానోపాధ్యాయులు బండి రమేష్, రిసోర్స్ పర్సన్స్, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**బెల్లంపల్లి**
మండలంలోని బుద్ధకాలన్ గ్రామపంచాయతీలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ షెడ్ నిర్మాణానికి భూమిపూజ చేసి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. గ్రామాలను పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దడంలో ఘన, ద్రవ వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు గ్రామపంచాయతీలు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించి, వన మహోత్సవం కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యులను చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎన్.కిషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్, పంచాయతీరాజ్ డి.ఈ.ఈ. రవీందర్, గ్రామ సర్పంచ్ దాడి నాగేశ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**భీమిని**
మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమానికి హాజరై మొక్కలు నాటారు. భావితరాలకు సహజ సిద్ధమైన సమతుల్య వాతావరణాన్ని అందించడంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. అనంతరం వడల, జగ్గయ్యపేట గ్రామాలలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ, అభివృద్ధి పనుల నాణ్యత ప్రమాణాలు పరిశీలించి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేస్లాపూర్ గ్రామపంచాయతీలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనం, అంగన్‌వాడీ కేంద్రం, ఎంపీపీఎస్ కేస్లాపూర్--గట్టుపల్లి పాఠశాలను సందర్శించి మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి చదువు, అభ్యాసం, భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన వాతావరణం, తగిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ద్వారా ముగ్గురు మంచిర్యాల జిల్లా వాసులకు ఉద్యోగాలు,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 8, 2026:**
నిరుద్యోగ యువతకు టాస్క్ కేంద్రంగా వివిధ సాంకేతిక కోర్సులలో అందిస్తున్న శిక్షణ ద్వారా జిల్లాకు చెందిన ముగ్గురికి క్యాంపస్ ప్లేస్మెంట్ లో ఉద్యోగాలు లభించాయని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ సాంకేతిక కోర్సులలో శిక్షణ అందించి ఉపాధి



అవకాశాలు కల్పించే దిశగా టాస్క్ కేంద్రం ద్వారా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో టాస్క్ కేంద్రంలో శిక్షణ పొందిన జి. కావ్య, ఎమ్. అంజలి, కె. సాయివాణి లు అత్యున్నత ప్రతిభ కనబరిచి టిసిఎస్ , క్యాంపస్ ప్లేస్‌మెంట్ ఎంపికై ఉద్యోగాలు పొందడం అభినందనీయమని తెలిపారు. టాస్క్ కేంద్రంగా అందిస్తున్న శిక్షణను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఎస్ఐఆర్ ఓటరు జాబితాల పంపిణీ

**మల్కాజిగిరి, జనసముద్రం న్యూస్ జూలై 08**
భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక ముమ్మర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా సిద్ధమైన ఓటరు జాబితాల పంపిణీ కార్యక్రమం నేరేడ్మెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బూత్ స్థాయి ప్రతినిధులకు (బీఎల్ఏలు) ఓటరు జాబితాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి, కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణలు, చిరునామా మార్పులు తదితర అంశాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కోరారు.ఓటరు జాబితాల ఖచ్చితత్వం ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్న ఆయన, భారత



ఎన్నికల కమిషన్ చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి బూత్ స్థాయి ప్రతినిధి, పార్టీ కార్యకర్త చురుకుగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 184 బలరాం నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు గంగాదరి కృష్ణ, ఈ. గణేష్, పగిడిపల్లి శ్రీనివాస్, తుపాకుల జనార్ధన్, హేమంత్ పటేల్, గుట్ల శివ సాయి యాదవ్, కోటేశ్వర్, రాజ్‌కుమార్, జంగిలి శివకుమార్, శ్రీధర్ గౌడ్, ఎం.ఆర్. శ్రీనివాస్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా,డివిజన్ అధ్యక్షులకు నియామక పత్రాలు అందచేసిన వజ్రేష్ యాదవ్

**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**
మేడ్చల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేసి తిరుగులేని శక్తి గా తీర్చి దిద్దాలని మేడ్చల్ డి సి సి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.ఈ మేరకు బోడుప్పల్ లో తన నివాసంలో జరిగిన సమావేశం లో నూతనంగా ఎన్నికైన డివిజన్ అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు.



## అంగన్వాడి కేంద్రం ఎస్సీ కాలనీలో ఆయుర్వేద ఆరోగ్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్

( జన (సముద్రం )(నాయక్ )(రాజుపాలెం )

మండలం కోట నెమలిపురి అంగన్వాడి సెంటర్ పైఅధికారుల గోపాలకృష్ణ డైరెక్టర్ ఆయుష్ శాఖ డాక్టర్ ఎం శేఖర్ రాజు ప్రాంతీయ ఉపాసంచాలకులు గారి ఆదేశానుసారం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు వైద్య శిబిరం శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యం పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండలంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల కోట నెమలిపురి మరియు గణపవరం నందు ఆయుర్వేద ఉచిత వైద్య సేవలను అందిస్తున్నారని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలను మండలంలోని గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని డాక్టర్ శ్రీనివాస్ మరియు డాక్టర్ కాంచన కోరుచున్నారు సీజన్ మారుతుంది కాబట్టి సీజన్ వ్యాధులు ప్రభులే అవకాశం ఉన్నందున ప్రజలు విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించవలనని మరియు ఆహార పదార్థాలు వేడివేడిగా ఉన్నాయి తీసుకొని బయట లభించే రోడ్డుపైన లభించే తినుబండారాలు శీతల పానీయాలకు దూరంగా ఉండాలని తెలియపరిచారు మురికి కాలువల శుభ్రంగా ఉంచుకోవాలని లేనిచో దోమల అభివృద్ధి చెంది దోమ కాటు వలన అనేక రకాల జ్వరాలు



ఫైలేరియా మలేరియా డెంగ్యూ చికెన్ గనియ మొదలగు వ్యాధులు వస్తాయని తెలియపరచి వాటి నివారణ గురించి తెలియపరిచినారు తదుపరి విద్యార్థినీ విద్యార్థులకు మరియు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది ప్రాణయామము ధ్యానము యోగా చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళ్యాణి అంగన్వాడి టీచర్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది సామ్రాజ్యం యశోదమ్మ మరియమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు ఎస్ లక్ష్మీనారాయణ కాంపౌండర్ పాల్గొన్నారురాజుపాలెం మండలం కోట నెమలిపురి అంగన్వాడి సెంటర్ పైఅధికారుల శ్రీగోపాలకృష్ణ డైరెక్టర్ ఆయుష్ శాఖ డాక్టర్ ఎం శేఖర్ రాజు ప్రాంతీయ ఉపాసంచాలకులు గారి ఆదేశానుసారం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు వైద్య శిబిరం శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యం పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండలంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల కోట నెమలిపురి మరియు గణపవరం నందు ఆయుర్వేద ఉచిత వైద్య సేవలను అందిస్తున్నారని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలను మండలంలోని గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని డాక్టర్ శ్రీనివాస్ మరియు డాక్టర్ కాంచన కోరుచున్నారు సీజన్ మారుతుంది కాబట్టి సీజన్ వ్యాధులు ప్రభులే అవకాశం ఉన్నందున ప్రజలు విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించవలనని మరియు ఆహార పదార్థాలు వేడివేడిగా ఉన్నాయి తీసుకొని బయట లభించే రోడ్డుపైన లభించే తినుబండారాలు శీతల పానీయాలకు దూరంగా ఉండాలని తెలియపరిచారు మురికి కాలువల శుభ్రంగా ఉంచుకోవాలని లేనిచో దోమల అభివృద్ధి చెంది దోమ కాటు వలన అనేక రకాల జ్వరాలు ఫైలేరియా మలేరియా డెంగ్యూ చికెన్ గనియ మొదలగు వ్యాధులు వస్తాయని తెలియపరచి వాటి నివారణ గురించి తెలియపరిచినారు తదుపరి విద్యార్థినీ విద్యార్థులకు మరియు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది ప్రాణయామము ధ్యానము యోగా చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళ్యాణి అంగన్వాడి టీచర్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది సామ్రాజ్యం యశోదమ్మ మరియమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు ఎస్ లక్ష్మీనారాయణ కాంపౌండర్ పాల్గొన్నారు

## నిమ్మనపల్లి మండలం లో డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి 77వ జయంతి

జనసముద్రం న్యూస్, నిమ్మనపల్లి(మదనపల్లి), జులై 8:-

ఈరోజు బుధవారం ఉదయం నిమ్మనపల్లి పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు వారు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి జయం సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాను.డాక్టర్ వైఎస్ఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో చారిత్రాత్మక పథకాలను అమలు చేశారు.ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందించారు.108 అంబులెన్స్, 104 ఆరోగ్య సేవలు ద్వారా అత్యవసర వైద్య సేవలను ప్రతి గ్రామానికి చేరవేశారు.ఉచిత విద్యుత్ అందించి రైతులకు అండగా నిలిచారు.జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులను చేపట్టి రైతుల జీవితాల్లో వెలుగులు నింపారు.ఇందిరమ్మ ఇళ్లు ద్వారా పేదలకు సొంత ఇంటి కలను నిజం చేశారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా పేద విద్యార్థులకు



ఉన్నత విద్య అందేలా చేశారు.లిరెండు రూపాయల బియ్యం, లిలిసామాజిక పెన్షన్లులి ద్వారా పేద కుటుంబాలకు భరోసా కల్పించారు.

రైతు రుణ మాఫీ, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో రైతుల కష్టాలను తగ్గించారు.

మైనార్టీలు, మహిళలు, స్వయం సహాయక సంఘాలు అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారు.

అందుకే డాక్టర్ వైఎస్ఆర్ గారు కేవలం ఒక నాయకుడు కాదు...పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజానేత. ఆయన ఆశయాలను కొనసాగించడం,



ప్రజలకు సేవ చేయడం మనందరి బాధ్యత. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రమణ రెడ్డి, రెడ్డి శేఖర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, దొర విజయ్ కుమార్ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి, రామారావు, ఈశ్వరయ్య,బొట్టు రమణ, గంగాధర్, రవి, హేమంత్, నవాజ్, మనీ, నాగార్జున, రవితేజ,నియాజ్, హోటల్ రఫీ, రమణారెడ్డి, సుధాకర్, విజయ భాస్కర్ రెడ్డి యుగంధర్ రెడ్డి మరియు వైఎస్ఆర్ సిపి కుటుంబ సభ్యుల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎం.లక్ష్మయ్య ను ఘనంగా సత్కరించిన డివిఎంసి మెంబర్స్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్, చింతపల్లి లాజర్ బాబు

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జూలై 8 ;

ఇటీవల జిల్లా ఎస్సీ సంక్షేమ మరియు సాధికారత అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎం.లక్ష్మయ్య ను బుధవారం

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని జిల్లా ఎస్సీ సంక్షేమం మరియు సాధికారత అధికారి వారి కార్యాలయం నందు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్, చింతపల్లి లాజర్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లా ఎస్సీ సంక్షేమం మరియు సాధికారత అధికారిగా ఎం.లక్ష్మయ్య బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని,ఎస్సీల సమస్యలపై ఆయనకు పూర్తి గా అవగాహన ఉందని, ఎస్సీల సమస్యల పరిష్కారానికి, వారి అభివృద్ధికి, సాధికారతకు కృషి చేయాలని ఆయనను కోరారు. పల్నాడు జిల్లాలోని, జస్టిస్ పుల్లయ్య కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని, ప్రతినెల చివరి రోజున దళితవాడలో పౌర హక్కుల దినోత్సవాన్ని సక్రమంగా నిర్వహించేలా



చూడాలని, పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ నూతన కమిటీ ఏర్పాటై పది నెలలు గడుస్తున్నా మూడు నెలలకోసారి కలెక్టర్ అధ్యక్షతన సమావేశం ఇంత వరకు జరగలేదని గతంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ డిడి ఇంతవరకు సమావేశం ఏర్పాటు చేయించలేదని

ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుక వెళ్లి వెంటనే సమావేశం ఏర్పాటు చేయించేలా చూడాలని విజ్ఞప్తి చేస్తూ పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సమస్యలపై సానుకూలంగా స్పందించి పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ సమావేశం గురించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలో సమావేశం ఏర్పాటు చేయించేలా చూస్తానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారని ప్రసాద్ అన్నారు. జిల్లా ఎస్సీ సంక్షేమం మరియు సాధికారత అధికారి ఎం. లక్ష్మయ్య



ను కలిసి అభినందనలు తెలియజేసిన వారిలో పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్,

దళిత ప్రజా ఫ్రంట్ వ్యవస్థాపకులు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ (బాండెడ్ లేబర్) చింతపల్లి లాజర్ బాబు, పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పెద్దేటి పౌలేస్ తదితరులు ఉన్నారు.

## మహానేత వైఎస్సార్ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్, ఓఆర్ఎస్ జ్యూస్ పంపిణీ

జనసముద్రం న్యూస్, మదనపల్లె, జూలై 8:

దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా మదనపల్లె సర్వోధన ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో బుధవారం పండ్లు, బ్రెడ్, ఓఆర్ఎస్ జ్యూస్ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా





నిర్వహించారు. రాజంపేట ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి, మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు, మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌చార్జ్ నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో, వైఎస్సార్సీపీ యువ నాయకుడు హర్షవర్ధన్ రెడ్డి (హర్ష) ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా జీవితాంతం సేవలందించిన మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఆశయాలను స్మరించుకుంటూ ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పేదల సంక్షేమం కోసం వైఎస్సార్ అమలు చేసిన పథకాలు, ప్రజల పట్ల ఆయన



చూపిన మానవత్వం చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన చూపిన సేవా మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగుల సహాయకులు, ప్రజలకు పండ్లు, బ్రెడ్‌తో పాటు ఓఆర్ఎస్ జ్యూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భయ్యా రెడ్డి, రెడ్డి భాస్కర్, పూర్ణ, రతీష్, అశోక్ రాయల్, కౌశిక్ రాజు, గోవా బ్రదర్స్, గిరీష్, దీపు, వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## జులై 10న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్: PDSU పిలుపు

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ప్రతినిధి జులై 8 :

తెలంగాణ రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జులై 10వ తేదీన నిర్వహించ తలపెట్టిన రాష్ట్రవ్యాప్త కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు పిలుపునిచ్చింది. మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణ కేంద్రంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో బుధవారం ఒక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షుడు పి. సికిందర్ మాట్లాడుతూ.. వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ బంద్ పిలుపునిచ్చినట్లు తెలిపారు. విద్యార్థుల హక్కులు, విద్యావ్యవస్థ బలోపేతం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే అమలు చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలి, సకాలంలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలి. ప్రైవేటు విద్యాసంస్థల్లో సాగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 'ఫీజుల నియంత్రణ చట్టం' తీసుకురావాలి.



యూనివర్సిటీలలో పెండింగ్‌లో ఉన్న మెస్ బకాయిలను వెంటనే రద్దు చేయాలి. నర్సింగ్ చదువుతున్న విద్యార్థినులకు ఉచితంగా హాస్టల్ సౌకర్యం కల్పించాలి. ఇంజనీరింగ్ విద్య పేరుతో అక్రమంగా డొనేషన్లు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి.ఈ నేపథ్యంలో జులై 10న జరిగే బంద్‌లో ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు తెలపాలని సికిందర్ కోరారు. ఈ సమావేశంలో పిడిఎస్యు నాయకులు కిరణ్, మనీతేజ, అనిల్, రాహుల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తరలించు వాహనాలకు జిపిఎస్ తప్పనిసరి

### మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 8, 2026:

వరి ధాన్యం తరలించు వాహనాలకు జిపిఎస్ తప్పనిసరిగా అమర్చాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి ధాన్యము, గన్ని సంచులు రవాణా చేయు వాహనాల గుత్తేదారులతో వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ సిస్టంపై



సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ నాటికి ధాన్యము, గన్ని సంచులు రవాణా చేయు వాహనాలన్నింటికీ జిపిఎస్ ట్రాకింగ్ తప్పనిసరిగా అమర్చాలని రవాణా గుత్తేదారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ద్వారకాతిరుమలలో ఘనంగా వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు.

### నివాళులర్పించిన తానేటి వనిత.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 8 ద్వారకాతిరుమల ప్రతినిధి.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత,దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు బుధవారం ద్వారకాతిరుమల గ్రామంలో ఘనంగా జరిగాయి. గోపాలపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, మాజీ మంత్రి తానేటి వనిత ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, అభిమానులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి తానేటి వనిత పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, "రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్ సేవలు మరియు జలయజ్ఞం వంటి సంక్షేమ పథకాలతో కోట్లాది మంది జీవితాల్లో వైఎస్సార్ వెలుగులు నింపారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చే పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టిన దూరదృష్టి గల నాయకుడు ఆయన. ఆ



ప్రాజెక్టును పూర్తి చేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి" అని కొనియాడారు.కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా కేక్ కటింగ్ నిర్వహించి జయంతి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి, రాజన్న ఆశయాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండల వైఎస్సార్సీపీ నాయకులు ప్రతాపనేని శ్రీనివాసరావు , పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, బొండాడ వెంకన్న బాబు, అచ్యుత యేసు బాబు, పొనమాల ఉమామహేశ్వరరావు, ఉక్కుర్తి వెంకట్రావు, చిలుకూరి నాగసుబ్రమణ్యం, చిలుకూరి చంద్రశేఖర రావు, దూలపల్లి ప్రసాద్, కనుగొల్ల కాశితో పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల ఆశాజ్యోతిమాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు



జనసముద్రం న్యూస్ అమడగూరు 08/07/2026

శ్రీ సత్య సాయి జిల్లా అమడగూరు మండలం జులై 8వ తేదీ 2026 బుధవారం

సత్యసాయి జిల్లా ఆమడగూరు మండల మండల కేంద్రంలో పేదల పెన్నిధి ఆరోగ్య విధాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అపర భగీరథుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి వేడుకలుఆమడగూరు మండల బస్టాండ్ ఆవరణంలోనేవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ తనకంటి జయప్ప ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

ఈ కార్యక్రమంలో తనకంటి జయప్ప మాట్లాడుతూ ఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కట్ చేసి ప్రజలు కార్యకర్తలు శ్రేయోభి లాషులు పండగల జయంతి వేడుకలు జరుపుకున్నారు అదేవిధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రి అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశయాలను కొనసాగించాలని ప్రజల గుండెల్లో తండ్రి తగిన తనయుడుగా ప్రజలు గుండెల్లో స్థానం సంపాదించుకొని 2019 ఎన్నికల్లో 151 సీట్లు గెలిచి అఖండ మెజారిటీతో చరిత్ర సృష్టించి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ప్రజల గుండెల్లో ఆరాధ్య దైవంగా నిలిచాడు ప్రజలకు నవరత్నాలు అని పథకాలు పెట్టి ప్రజలకు ఎంతో మేలు చేశాడు అలాంటి మహానుభావుని తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు ప్రజలు శ్రేయోభిలాషులు వైఎస్ఆర్ పార్టీ శ్రేణులు మనమందరం ఏకతాటిక నడిచి తిరిగి ముఖ్యమంత్రిని వైయస్సార్ పార్టీ సంకల్పమని వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ తనకంటి జయప్ప మాట్లాడారు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు సర్పంచ్ సురేందర్ రెడ్డి తనకంటపల్లి చిన్నప్ప జెకె పల్లి వాలంటరీ రమణ సురేష్ దొడ్డప్ప సీకిరేవులపల్లి ఆదినారాయణ కస్సముద్రసం , ప్రతాప్ రెడ్డి, బి. లక్ష్మి నారాయణ, పి, అల్లాబకష్, జి,. రామాంజినేయులు మహమ్మదాబాద్ ఫోటోగ్రా

# అనంతపురంలో సంచలనం రేపిన హత్య కేసు ఛేదింపు -- నలుగురు నిందితుల అరెస్ట్

**జనసముద్రం న్యూస్ అనంతపురం అర్బన్ జూలై 8:**

బుక్కరాయసముద్రం మండలంలోని బీజేపీ కొట్టాల సమీపంలోని వెంచర్‌లో ఈ నెల 4వ తేదీన జరిగిన ఎరుకుల నాగరాజు హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి, హత్యకు ఉపయోగించిన పిడి బాకు, ఒక ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, జూలై 4వ తేదీ రాత్రి సుమారు 10 గంటల సమయంలో ధర్మవరానికి చెందిన ఎరుకుల నాగరాజును మద్యం సేవించేందుకు తీసుకెళ్లిన కమ్మర సురేష్ తన వద్ద ఉన్న బాకుతో ఛాతీపై పలుమార్లు పొడిచాడు. అనంతరం సాకే కార్తీక్ బండరాయితో దాడి చేయడంతో నాగరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. దర్యాప్తులో ఈ హత్య వెనుక సాకే ఆంజనేయులు, సాకే కవిత, వెంకటరమణలు



పన్నిన ముందస్తు కుట్ర ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మృతుడు నాగరాజు భార్య కవిత రెండు సంవత్సరాల క్రితం ఆంజనేయులతో వెళ్లిపోవడంతో ఇరు కుటుంబాల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయని, ఈ నేపథ్యంలో తమకు ప్రమాదం ఉంటుందని భావించిన నిందితులు హత్యకు కుట్ర పన్నినట్లు విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో సాకే ఆంజనేయులు (33), సాకే కవిత (32), కమ్మర సురేష్ (26), సాకే కార్తీక్ (26)లను అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన పిడి బాకు, ఏపీ21-డీజీ-0884 నంబరు గల బజాజ్ జు-100 మోటార్‌సైకిల్, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, రూరల్ డీఎస్పీ టి. శ్రీనివాసులు పర్యవేక్షణలో బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం. సుబ్బారాయుడు, ఎస్ఐలు పి.వై. ఆంజనేయులు, గోవిందు మరియు సిబ్బంది ప్రత్యేక బృందంగా దర్యాప్తు చేపట్టారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిందితులను ఇస్కాన్ టెంపుల్ సమీపంలో అరెస్టు చేశారు. హత్య జరిగిన కొద్ది రోజుల్లోనే కేసును ఛేదించి నిందితులను అరెస్టు చేసిన పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ, రూరల్ డీఎస్పీ అభినందించారు.

# చిన్నారిపై అఘాయిత్యం, హత్యా యత్నం: నిందితుడికి జీవిత ఖైదు.

**ఏలూరు పోక్సో కోర్టు సంచలన తీర్పు.**

**బాధితురాలికి రూ.3 లక్షల పరిహారం.**

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 8 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

2015లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మైనర్ బాలికపై అత్యాచారం మరియు హత్యా యత్నం కేసులో నిందితుడికి ఏలూరు పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితుడు వడ్లమూడి బాలకృష్ణకు జీవిత ఖైదుతో పాటు భారీ జరిమానా విధిస్తూ గౌరవ న్యాయమూర్తి కుమారి కానుగల వాణిశ్రీ తీర్పునిచ్చారు. 2015, అక్టోబర్ 21న ద్వారకా తిరుమల మండలం సుభద్రపాలెం గ్రామంలో ఈ దారుణం జరిగింది. నిందితుడు వడ్లమూడి బాలకృష్ణ 11 ఏళ్ల మైనర్ బాలిక తల్లిదండ్రులపై ఇనుప రాడ్డుతో దాడి చేసి అపస్మారక స్థితిలోకి పంపాడు. అనంతరం బాలికపై అత్యాచారానికి పాల్పడి, నేరాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఆమె కాళ్లు, చేతులు కట్టి గ్యాస్ సిలిండర్ ద్వారా నిప్పు పెట్టి హతమార్చేందుకు ప్రయత్నించాడు. ఆ సమయంలో తీవ్ర గాయాలపాలైన బాలిక, ప్రాణాపాయ స్థితిలో బయటపడి బంధువులకు సమాచారం అందించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ద్వారకా తిరుమల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో కోర్టు కఠిన శిక్షలను ఖరారు చేసింది. నిందితుడు బతికి ఉన్నంత వరకు జైలు శిక్ష మరియు రూ. 10,000 జరిమానా. వివిధ సెక్షన్ల (324, 450, 506, 436, 307 ఖూజ) కింద మొత్తం 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 25,000 జరిమానా విధించింది. బాధితురాలికి రూ. 3 లక్షల నష్టపరిహారం అందజేయాలని, అలాగే నిందితుడి నుంచి వసూలైన జరిమానాలో రూ. 25,000 ఆమెకు చెల్లించాలని కోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ...చిన్న పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడే వారికి సమాజంలో చోటు లేదని, ఇటువంటి నేరస్థులకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా వాదించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ వాసర్ల అమర్ శ్రీనివాస్ ని ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే అప్పటి దర్యాప్తు అధికారులు డీఎస్పీలు సరిత, ఎం. వెంకటేశ్వరరావులతో పాటు, దర్యాప్తులో సహకరించిన డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్, కోర్టు మానిటరింగ్ ఇన్‌స్పెక్టర్ ఎం. సుబ్బారావు, భీమడోలు సీఐ కృష్ణ, ఎస్ఐ సుధీర్ మరియు కోర్టు మానిటరింగ్ సిబ్బందిని ఎస్పీ ప్రశంసించారు.

# చిన్న వెంకన్న నిత్యాన్నదానానికి విరాళం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 8 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి శనివారం తణుకు వాస్తవ్యులు ఎస్. రామ సాయి ఆకాష్ కుటుంబ సభ్యులు రూ.1,11,111/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం సూపర్నెంట్ ఐ వి రామారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# ఆయిల్ ఫామ్ పండ్ల తోటలు సాగు చేయండి

**జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర**

**జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మండలం జూలై 8.**



మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రంలోని చింతగూడెం కోమట్లగూడెం గంగారం కాటినాగారం పలు గ్రామాలలో ఈరోజు జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర పర్యటించి రైతులతో నేరుగా మాట్లాడారు. రైతులు దీర్ఘకాలంగా ఒకే రకమైన పంటలు సాగు చేయకుండా పంట మార్పిడి పద్ధతులను అవలంబించి తద్వారా అధిక లాభాలు పొందాలని సూచించారు. రైతులు ఆయిల్ ఫామ్ పప్పు దినుసులు పండ్లతోటలు వంటి పంటలను వేయాలని దానికి కావలసిన అన్ని రకాల సౌకర్యాలు నీటి వసతి ఉండాలని తెలిపారు. యూరియా బుకింగ్ యాప్ మరియు బుకింగ్లను పర్యవేక్షించారు రైతులతో సంభాషించి వారికి నానో యూరియా నానో డిఏపి వాడకం గూర్చి తెలిపారు. మండలంలోని యూరియా నిల్వల లభ్యతను ఏఆర్ఎస్కె హెచ్ఎసిఐ పిఏసిఎస్ సెంటర్లను పరిశీలించారు రైతులకు యూరియా కావలసినంత అందుబాటులో ఉందని అందరూ యాప్ లో బుక్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగారం ఏవో వేణు యాదవ్. గంగారం ఏ ఈ ఓ రాజేష్. పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం తెలంగాణను అప్పుల పాలు చేసింది ఆది శ్రీనివాస్ , ప్రభుత్వ విప్

గత ప్రభుత్వం తెలంగాణను అప్పుల పాలు చేసింద నీ
బీఆర్ఎస్ పాలకులు ఆర్థిక ఉగ్రవాదులుగా మారారు.. తెలంగాణను ధ్వంసం చేశార నీ ధ్వజమెత్తారు కాళేశ్వరంపైన తప్పుడు ప్రచారం మొదలు పెట్టారు.. హరీష్ రావు అబద్దాలను మోస్తు కన్నెపల్లి పంప్ హౌస్ ను ఆన్ చేయమని చెపుతున్నాడ నీ మూడు నెలలు ఇరిగేషన్ శాఖ మంత్రి పదవి ఇస్తే నీళ్లు తెప్పిస్తానని హరీష్ రావు ప్రగల్భాలు పలుకుతున్నాడు.. 2014 నుంచి ఐదేళ్ల పాటు ఇరిగేషన్ శాఖ మంత్రి గా హరీష్ రావు పనితనం చూసే కేసీఆర్ తర్వాత ఆయనకు కొంత కాలం పదవి ఇవ్వకుండా పక్కన పెట్టాడ నీ తెలిపారు ఇరిగేషన్ లో హరీష్ రావు అక్రమ వసూళ్లకు పరిమితం అయ్యాడనే పక్కన కూర్చోబెట్టాడ నీ మళ్లీ నీకు ఇరిగేషన్ శాఖ కావాలా..? ప్రజలకు సమాధానం చెప్పు.. అని ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీ కి వచ్చి సమాధానం చెపితే వారం కాదు మూడేళ్ల సమయం ఇస్తామని మా ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు.. మేడిగడ్డలో నీళ్లు నిలిపితే తలెత్తే పరిణామాలను మా సీఎం చాలా స్పష్టంగా వివరించారు... మేడిగడ్డ కుంగిపోయిని తర్వాత నీళ్లు కిందకు వదిలేయాలని ఎన్ డీఎస్ ఏ తేల్చి చెప్పింద నీ వెల్లడించారు మేడిగడ్డ లో నీళ్లు ఉంటేనే కన్నెపల్లి పంప్ హౌస్ ను ఆన్ చేసే అవకాశముంద నీ మేడిగడ్డ, అన్నారం, సుందీళ్ల 10, 8, 5 మీటర్ల నీళ్లు నిల్వ ఉంటేనే పంప్ లు ఆన్ చేయడానికి అవకాశం ఉంటుంది.. నీళ్లు నిల్వ ఉంచినప్పుడు బ్యారేజ్ లకు ఏదైనా జరిగి కింద ఉన్న గ్రామాలు మునిగిపోతే ఎవరిది బాధ్యత.. అని తెలిపారు బ్యారేజ్ లను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నదే మా తపన..
రాజకీయాలు తప్ప బీఆర్ఎస్ నాయకులకు ఏదీ పట్టద నీ తెలిపారు కాళేశ్వరం పేరిట రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన తీరును తెలంగాణ రైతులు గమనిస్తున్నారు.. ప్లానింగ్, డిజైన్ , నిర్మాణ , నాణ్యాతా లోపాలతో ఇంజనీర్ల సలహాలు తీసుకోకుండా మెదడును రంగరించి కాళేశ్వరం నిర్మించిన కేసీఆర్ దీనికి బాధ్యత వహించాల నీ అసెంబ్లీకి కేసీఆర్ వచ్చి సలహాలు, సూచనలు ఇస్తే రాష్ట్రం అంతా వినంటుంది..

# జేఎన్‌టీయూ, కూకట్‌పల్లి వై జంక్షన్‌లతో పాటు గచ్చిబౌలి వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలపై క్షేత్రస్థాయి లో పర్యటించి పరిశీలించిన జాయింట్ సీపీ సన్ ప్రీత్ సింగ్

- **ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వర్షాకాలంలో ఇబ్బందులు నివారించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు జాయింట్ సీపీ సన్ ప్రీత్ సింగ్ సూచన**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ నివారణ, ట్రాఫిక్ ప్రవాహాన్ని మరింత సులభతరం చేయడం, వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టడం లక్ష్యంగా జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్., బుధవారం జేఎన్‌టీయూ జంక్షన్, కూకట్‌పల్లి వై జంక్షన్‌లతో పాటు గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన వాటర్ లాగింగ్ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
ఈ సందర్భంగా డీసీపీ ట్రాఫిక్--2 శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్., అదనపు డీసీపీ ట్రాఫిక్--2 వీరన్న, కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్యలతో కలిసి జేఎన్‌టీయూ, కూకట్‌పల్లి వై జంక్షన్‌లలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలు, వాహనాల రద్దీ, సిగ్నల్ నిర్వహణ, ట్రాఫిక్ ప్రవాహంపై సమీక్ష నిర్వహించారు. అనంతరం డీసీపీ ట్రాఫిక్--1 ఎస్. రవికుమార్, అదనపు డీసీపీ ట్రాఫిక్--1 జి. హనుమంతరావుతో కలిసి గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్‌సీయూ గేట్ నెం.2, ఐఐఎల్ యూ-టర్న్ వద్ద ఉన్న ప్రధాన వాటర్ లాగింగ్ ప్రాంతాలను సందర్శించి, అక్కడ కొనసాగుతున్న సమస్యల పరిష్కార పనులను పరిశీలించారు.
ట్రాఫిక్ రద్దీకి కారణమవుతున్న అంశాలను గుర్తించి, వాహనాల రాకపోకలు మరింత సాఫీగా సాగేలా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు జాయింట్ సీపీ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా పీక్ అవర్స్‌లో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించడం, జంక్షన్‌ల వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను సమన్వయంతో అమలు చేయాలని ఆదేశించారు.
అదేవిధంగా, వర్షాకాలంలో నీటి నిల్వల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాటర్ లాగింగ్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.
63రూ.4 కోట్ల నిధులతో సంగారెడ్డి మున్సిపాలిటీ లో సిసి రోడ్ పనులను ప్రారంభించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి
- రూ. 1.40 కోట్లతో 11 వ వార్డు శిల్పా వెంచర్ లో సిసి రోడ్
- ?రూ.1.60 కోట్లతో 33 వ వార్డులో సిసి ? రోడ్
- రూ. 1 కోట్లతో 28 వ వార్డు లో సిసి రోడ్‌సంగారెడ్డి జూలై 8 జన తెలంగాణ
టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి బుధవారం సంగారెడ్డి మున్సిపాలిటీ లో రూ. 4 కోట్లతో చేపట్టిన సిసి రోడ్ పనులను ప్రారంభించారు. 11 వ వార్డు లోని శిల్పా వెంచర్ సిసి రోడ్ పనులను ప్రారంభించారు. అనంతరం 33 వ వార్డు, 28 వార్డుల్లో సిసి రోడ్ పనులను సైతం ఆమె ప్రారంభించారు.
ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ జగ్గారెడ్డి సహకారం తో సంగారెడ్డి మున్సిపాలిటీ లో పనులు ప్రారంభమవుతున్నాయని, రానున్న కాలంలో మరిన్ని నిధులతో సంగారెడ్డి లో ప్రతీ వార్డ్ లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామన్నరు.
ఈ కార్యక్రమం లోమున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డి ఈ రఘు రాథోడ్,, బ్లాక్ ప్రెసిడెంట్ జార్జ్, నాయకులు కూన సంతోష్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్ , నాయకులు మహేష్, రవి నాయక్, తులసి రామ్, దశరథ్ రెడ్డి, శైలేష్ రెడ్డి, శ్రీశైలం, సతీశ్ రెడ్డి, నవాజ్, అశ్విన్, కో ఆప్షన్ సభ్యులు బబ్బు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి జయంతి

దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని గాయత్రి నగర్ మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో, అల్లాపూర్ వాజిద్ పాషా ఆధ్వర్యంలో, కెపిహెచ్‌బి సతీష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో, ప్రశాంత్ నగర్ నాగార్జున మరియు రమణ ఆధ్వర్యంలో, ఆంజనేయ నగర్ లో శంకర్ ఆధ్వర్యంలో ఆంప్రాంతాల్లో నిర్వహించిన జయంతి కార్యక్రమాలకు టి.పి.సి.సి. వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై డా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా బండి రమేష్ గారు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించి కోట్లాది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, జలయజ్ఞం, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ గృహాలు వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు చేపట్టిన చారిత్రాత్మక పాదయాత్ర ద్వారా డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు నిజమైన ప్రజానాయకుడిగా నిలిచారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని అన్నారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం మరియు సమగ్ర అభివృద్ధి

# నేరేడు పండు.. ఉపయోగాలు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి

**(జన సముద్రం )(నాయక్ )(రాజుపాలెం)**





షుగర్ పేషెంట్స్ కు ఆరోగ్య ప్రదాయని నేరేడు పండు..చాలా కాలంగా కడుపులో పేరుకుపోయిన మలినాలను బయటకు పోవటానికి నేరేడు పండ్లను తినటం మంచిది. పేగుల్లో చుట్టుకుపోయిన వెంట్రుకలకు కోసేసి బయటికి పంపే శక్తి నేరేడు పళ్ళకు ఉంది. నేరేడు పండ్లు శరీరానికి చలవ చేస్తాయి. దీర్ఘకాల వ్యాదుల నివారణకు నేరేడు పండ్లను తినటం వలన రోగ నిరోదకశక్తి పెరుగుతుంది. వ్యాధి తీవ్రతను తగ్గిస్తుంది. మూత్ర సంబంధ సమస్యల నుండి ఉపశమనాన్ని కలిగిస్తుంది. నీరసం, నిస్సత్తువ ఉన్న వారు నేరేడు పండును తింటే తక్షణ శక్తి వస్తుంది. వెన్నునొప్పి, నడుం నొప్పి, మోకాళ్ల నొప్పులు, నయం అవుతాయి. జిగట విరేచనాలతో బాధపడే వారికి నేరేడు పండ్ల రసాన్ని రెండు నుంచి మూడు చెంచాల చొప్పున ఇవ్వాలి. రోగికి శక్తితోపాటు పేగుల కదలికలు నియంత్రణలో ఉంటాయి. కాలేయం పనితీరు క్రమబద్ధీకరించడానికి లేదా శుభ్రపరచడానికి నేరేడు దివ్యౌషధంలా పనిచేస్తుందని కొన్ని అధ్యయనాలు తేల్చాయి. ఈ పండులోని యాంటీ ఆక్సిడెంట్లు మెదడుకు, గుండెకు ఔషధంగా పనిచేస్తాయి. జ్వరంగా ఉన్నపుడు ధనియాల రసంలో నేరేడు రసం కలిపి తీసుకుంటే.. శరీర తాపం తగ్గుతుందిట. మూత్రం మంట తగ్గడానికి నిమ్మరసం, నేరేడు రసం రెండు చెంచాల చొప్పున నీళ్లలో కలిపి తీసుకోవాలి. పిండి పదార్థాలు, కొవ్వు భయం ఉండదు కనుక నేరేడు పండ్లను అధిక బరువు ఉన్నవారు.. మధుమేహం రోగులు సైతం వీటిని రోజుకు ఆరు నుంచి ఎనిమిది దాకా తినవచ్చు. నేరేడు పండును రోజుకొకటి చొప్పున తింటే వైద్యుల నుంచి దూరంగా ఉండవచ్చునని చెబుతున్నారు. నేరేడు పండు వీరు తినకూడదు.. అయితే నేరేడు పండ్లను గర్భిణీలు ఎటువంటి పరిస్థితులలో తినకూడదు. నేరేడు అరగడానికి ఎక్కువసమయం పడుతుంది కాబట్టి.. ఉప్పు వేసి అప్పుడప్పుడు తీసుకోవాలి. భోజనమైన గంట తరువాత ఈ పండ్లు తీసుకుంటే.. ఆహారం జీర్ణమవుతుందిఅధికంగా తీసుకుంటే.. మలబద్ధకం సమస్యతోపాటు.. నోట్లో వెగటుగా ఉంటుంది. మీ డాక్టర్ ఆర్. శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి

# మంత్రి సీతక్కను కలిసిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు తిప్పర్తి శ్రీధర్

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 8**



మహబూబాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర శిశు సంక్షేమశాఖ మంత్రి ధన్సరి సీతక్కని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన తిప్పర్తి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే ముందుగా సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీతక్క శ్రీధర్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, కొత్త బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా జిల్లా పరిధిలో పార్టీ ఎస్సీ విభాగం బలోపేతం, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి అంశాలపై పరస్పరం చర్చించుకున్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సామాజిక న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీ లో మాత్రమే ఉంటుందని అన్నారు. వీరితో పాటు ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి శేషం కిరణ్, శ్రీనివాస్, పడిశాల విక్టర్ తదితరులు ఉన్నారు.

# మాచర్ల జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేటి పర్యటన వివరాలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, జూలై 8 ;**



జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు.

మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు అనగా 9.7.2026 అనగా గురువారం ఉదయం 9:30 నిమిషాలకు కారంపూడి మండలం లోని ఒప్పిచర్ల గ్రామంలో ఉన్నం హరిబాబు నూతన గృహప్రవేశం, సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమంలో, ఉదయం 10.30 నిమిషాలకు రెంటచింతల మండలంలోని తుమృకోట గ్రామంలో నిర్వహించే ముత్యాలమ్మ తల్లి తిరుణాళ్ల మహోత్సవంలో, మధ్యాహ్నం 12.30 నిమిషాలకు మాచర్ల పట్టణం, బిఎస్ఆర్ కళ్యాణ మండపం నందు జరిగే షేక్ మస్తాన్ వలి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొంటారని మాచర్ల శాసనసభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.

# ద్వారకాతిరుమలలో బిజెపిని తిరుగులేని శక్తిగా మారుస్తాం: రాయపాటి నాగ వెంకట శివరాజ్ చౌదరి.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 8 ద్వారకాతిరుమల ప్రతినిధి.**




ద్వారకాతిరుమల మండలంలో భారతీయ జనతా పార్టీని తిరుగులేని శక్తిగా మారుస్తాం. పార్టీ బలోపేతానికి యువత అంకితభావంతో కృషి చేస్తుంది" అని మండల యువ మోర్చా అధ్యక్షులు రాయపాటి నాగ వెంకట శివరాజ్ చౌదరి స్పష్టం చేశారు. రాజమండ్రి జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన 'యువసారథ్యం' కార్యక్రమంలో ఆయన రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షులు సునీల్ రెడ్డి చేతుల మీదుగా అధికారిక నియామక ధృవీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శివరాజ్ చౌదరి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తామని, విశ్వగురు నరేంద్ర మోదీ నాయకత్వంలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేస్తామని తెలిపారు. ద్వారకాతిరుమల మండలంలో ప్రతి కార్యకర్తను సమన్వయం చేసుకుంటూ, పార్టీని ఓటమి లేని శక్తిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ముఖ్య నాయకులు, యువ మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సూర్య ఆరోగ్య ఆయిల్ ప్రారంభోత్సవం లో పాల్గొన్న ప్రముఖులు





**మొగల్తూరు జులై 08 జనసముద్రం**

మొగల్తూరులో సూర్య ఆరోగ్య ఆయిల్ కేంద్రాన్ని ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ స్వచ్ఛమైన సహజ పదార్థాలతో తయారైన 100% కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ అంటూ సంస్థ ప్రతినిధులు ప్రచారం చేపట్టారు. సూర్య ఆరోగ్య ఆయిల్‌లో ఎలాంటి రసాయనాలు కలపకుండా సంప్రదాయ పద్ధతిలో తయారు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ ఆయిల్‌లో సహజ పోషకాలు సమృద్ధిగా ఉండటంతో పాటు వంటకాలకు మంచి రుచి, ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మొగల్తూరు పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు ఉత్పత్తి విశేషాలను వివరిస్తున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని కోరుకునే ప్రతి కుటుంబం సూర్య ఆరోగ్య ఆయిల్‌ను వినియోగించాలని సంస్థ ప్రతినిది పి రాణి, డేవిడ్ రాజు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ మంగపతి, యూనియన్ బ్యాంక్ జిల్లా ఎండిఎం నాగేంద్రప్రసాద్, మొగల్తూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ మధుబాబు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట సర్ పనితీరుపై సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 8:**

ఒంటిమిట్ట మండలంలో జరుగుతున్న సర్ పనితీరుపై రాజంపేట సబ్ కలెక్టర్ భావన భావన బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన ఒంటిమిట్ట దళిత కాలనీలో బిఎల్ఓ నిర్వహిస్తున్న సర్ కార్యక్రమాన్ని తాసిల్దార్ దామోదర్ రెడ్డి తో కలిసి సబ్ కలెక్టర్ భావన పరిశీలించారు. ప్రజల్లో సర్ పై ఉన్న సందేహాలను వీడి బి ఎల్ వో లకు సహకరించాలని ఆమె కోరారు.సర్ సర్వేలో ఒంటిమిట్ట మండలం పెనుకంజలో ఉందని త్వరత గతిన లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు.

## చింతలపూడి లో వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుక.



**జనసముద్రం న్యూస్ చింతలపూడి వెంకట్ జూలై08**

చింతలపూడిలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ .జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు నియోజకవర్గ ఇన్చార్జ్ కంభం విజయ రాజు ముఖ్యఅతిథిగా వచ్చారు. ఫైర్ స్టేషన్ సెంటర్లో గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జన్మదిన కేకును పంచుట ద్వారా వైయస్సార్ శ్రేణులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జానకి రెడ్డి, నీరజా సుధాకర్, కొప్పుల నాగేశ్వరరావు, బొడ్డు వెంకటేశ్వరరావు, మిరియాల దిలీప్, కాటూరి ఏలియా, ఆతుకూరి సుబ్బారావు, కృష్ణ మొదలగువారు పాల్గొన్నారు.

## గుజ్జుమానుపాకాలలో ఘనంగా స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది జూలై 8**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం గుజ్జుమానుపాకాలు గ్రామంలో స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు వైఎస్సార్‌సీపీ మండల నాయకులతో పాటు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ అమలు చేసిన పథకాలు చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమేష్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బిడిజన అప్పారావు, రాష్ట్ర ఆర్టీఐ కార్యదర్శి నీలాపు సూరిబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూదరాళ్లలో రాజన్న జయంతి వేడుకలు.



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది జూలై 8**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం బూదరాళ్ల పంచాయతీ, భూదరాళ్ల గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సూరిబాబు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన రాజన్న చిత్రపటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి రాజన్న సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజన్నకు ఘన నివాళులు అర్పిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు రాజన్న అని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఆయన చూపిన సంక్షేమ పాలన నేటి తరానికి ఆదర్శమని, ఆయన ఆశయాల సాధనకోసం ఒకృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు ఓ. బాలరాజు, ఓ. రాంబాబు, పి. ప్రసాద్, వి. మోహన్‌రావు, సిహెచ్ . వెంకటరమణ, వి. నాగరాజు, ఎం. శ్రీను తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు కలిసి వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారికి మిఠాయిలు పంపిణీ చేసి రాజన్న సేవలను మరోసారి స్మరించుకున్నారు.

## కేకు కట్ చేస్తున్న వైసిపీ నాయకులు.

## టైటిల్:-పేద బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వై ఎస్సార్.





**జన సముద్రం న్యూస్ , జులై 8, పుల్లల చెరువు,.**

మాజీ ముఖ్యమంత్రి,దివంగతఅ నేత డాక్టర్ వైస్ రాజ శేఖరరెడ్డి పేద బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని వైసిపీ మండల కన్వీనర్ దోమకాల. వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రమైన పుల్లల చెరువు లో ని వై ఎస్సార్ సెంటర్ లో డాక్టర్ వై ఎస్ రాజశేఖరరెడ్డి 77 వ జయంతి వేడుకలను వైసిపీ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు.వైఎస్సా ర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లార్పించారు.ఈరోజు సందర్భంగా కేకు కత్తిరించి పంచిపెట్టారు. ఈరోజు సందర్భంగా వైసిపీ మండల కన్వీనర్ దో మకాల. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అపర భగీరదుడు, మహానేత డాక్టర్ వై ఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలు మరువలేనివన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టాడాన్నారు.ఉచిత విద్యుత్, జలయజ్ఞం ఆరోగ్యశ్రీ లాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల గుండెల్లో వై ఎస్సార్ చిరస్తాయిగా నిలిచ్చాన్నారు.వైఎస్సా ర్ హాయాంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చేశాడాన్నారు రాష్ట్రంలో ఎన్నో ప్రాజెక్ట్ లను నిర్మించి రాష్ట్ర ప్రజలకు సాగు, తాగు నీరందించి అపర భగీరాదుడిగా పేరుగాంచ్చాన్నారు. వైఎస్సార్ ఆశయాల కానుగుణంగా నడుచుకోవాలన్నారు.అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వైసిపీ సీనియర్ నాయకులు ఆవుల. కోటివీరారెడ్డి, భూమిరెడ్డి. సుబ్బారెడ్డి, తమ్మినేని. సత్యనారాయణ రెడ్డి, ఆవుల. రమణా రెడ్డి, లింగంగుంట్ల. రాములు, కోర్లకుంట. జానకీ రఘు, వేముల. వెంకటేశ్వర్లు, జడ్పిటీసి వాగ్యా నాయక్, ఎల్లారెడ్డి. శ్రీనివాసరెడ్డి జిక్కి వెంకటేశ్వర్లు, బ్రహ్మానందరెడ్డి, కుడుముల. కాశయ్య, ముద్దా. వాసు, కుడుముల. సుందరరావు, దాసి. హనుమంతరావు, షేక్. బాజీ, దూదేకుల. ఖాసింవాలి, ఎల్ ప్రసాద్,వేముల. రమణమ్మ, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం.

## లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు.

**జనసముద్ర న్యూస్ ఏలూరు జిల్లా**
**జూలై 8 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ఆరోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలకు 'ముఖ్యమంత్రి సహాయ నిధి' ఒక వరప్రసాదమని గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు పేర్కొన్నారు. నల్లజర్ల మండలం, ప్రకాష్‌రావుపాలెంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో వైద్య సాయం కోసం ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క పేద కుటుంబానికి అండగా నిలవడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గోపాలపురం నియోజకవర్గంలో ఇప్పటివరకు 1525 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 12 కోట్ల 50 లక్షల విలువైన ఆర్థిక సాయాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల టీడీపీ అధ్యక్షులు లంక సత్యనారాయణ, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కూచిపూడి ఉదయ భాస్కర్, నల్లజర్ల, దేవరపల్లి, గోపాలపురం మండల పార్టీ అధ్యక్షులు తాతిన సత్యనారాయణ, తంగేళ్ల మునేశ్వరరావు, కొర్లపాటి రాము, రాజమండ్రి పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు ముళ్ళపూడి దొరజీ చౌదరి, పార్లమెంట్ కార్యదర్శి బళ్ల సూర్య చక్రం, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిడదవోలు పట్టణంలో టిడిపి క్లస్టర్ యూనిట్ సమావేశం

## నిడదవోలు అబ్జర్వర్ మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవీంద్రనాథ్ ఠాగూర్

**నరసాపురం జులై 08 జనసముద్రం జిల్లా**
**ప్రతినిధి ధనుంజయ్ నిడదవోలు పట్టణలోని**



తెలుగుదేశం పార్టీ క్లస్టర్, యూనిట్ పరిధి సమావేశాలు నిడదవోలు ఇంచార్జ్ సిల్క్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు నాయకత్వం లో నిడదవోలు అబ్జర్వర్ మరియు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ (రవి) నిర్వహించారు.

ఈ సందర్భంగా కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ (రవి) మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేరవేయడంతో పాటు గ్రామాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నిడదవోలు అబ్జర్వర్,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ (రవి)సూచించారు.


అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన సర్ (ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారు. ఓటర్ల జాబితాను పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఈ ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టబడిందని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవడం, తప్పులను సరిదిద్దుకోవడం, అవసరమైన మార్పులు చేర్పులు చేసుకోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీ నాయకులుకు , కార్యకర్తలకు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ సూచించారు.

తెలుగుదేశం పార్టీ విశిష్టత, పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ సంస్థాగత బలోపేతం తదితర అంశాలపై ఆయన విస్తృతంగా చర్చించి దిశానిర్దేశం చేశారు. అలాగే రాబోయే రోజుల్లో లోకల్ ఎలక్షన్స్ ఉన్నందున్న ఏ ఒక్క ఓటు వృధా కాకుండా నమోదు చేసుకోవాలి అని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వరావు, నరసాపురం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ సమతం వెంకటేశ్వరరావు, మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ ముంతాజ్, నాటక అకాడమీ డైరెక్టర్ ఫాతిమ, నాగావంశీ కార్పొరేషన్ డైరెక్టర్ కాళ్ళ. లక్ష్మణరావు,యూనిట్ ఇంచార్జి, మాజీ మునిసిపల్ కౌన్సిలర్ లు, ఏ. యం. సి. డైరెక్టర్ దేవళ్ల. శైలజ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొయ్యూరులో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ వేగవంతం

### 55 శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తి ప్రతి ఓటరు జాబితా పరిశీలించుకోవాలని ప్రత్యేక అధికారి పిలుపు

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూలై 8**





సమగ్రమైన, పారదర్శకమైన ఓటరు జాబితాలను రూపొందించాలనే లక్ష్యంతో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియను చేపట్టినట్లు కొయ్యూరు మండల ప్రత్యేక అధికారి పి. యస్. కుమార్ తెలిపారు. ఈ మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు)తో నిర్వహించిన సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. జూన్ 15న ప్రారంభమైన ప్రత్యేక సవరణ ప్రక్రియ జూలై 14 వరకు ఇంటింటి సర్వే రూపంలో కొనసాగుతుందని తెలిపారు. సేకరించిన వివరాల ఆధారంగా ముసాయిదా ఓటర్ల జాబితాను జూలై 21న ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు. ఆ జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు ఉంటే నిర్ణీత గడువులో తెలియజేయవచ్చని, అన్ని అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం తుది ఓటర్ల జాబితాను సెప్టెంబర్ 22న విడుదల చేస్తామని వెల్లడించారు. ఈ ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించిన ఆయన, గ్రామాల్లోని ప్రతి ఓటరు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా బీఎల్‌వోల ద్వారా పరిశీలించుకోవాలని కోరారు. బూత్ లెవల్ అధికారులు (BLOలు) ప్రతి ఇంటికి కనీసం మూడు సార్లు వెళ్లి ప్రీ-ప్రింటెడ్ ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తారని, వాటిని నింపడంలో ప్రజలకు సహాయం చేసి, తిరిగి సేకరించి 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేస్తున్నట్లు వివరించారు. కొయ్యూరు మండలంలోని 56 పోలింగ్ స్టేషన్లకు బూత్ లెవల్ అధికారులు, సహాయకులను నియమించామని, మండలంలోని 43,755 మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేశామని తెలిపారు. ఇప్పటివరకు 55 శాతం ఫారాలను తిరిగి సేకరించి డిజిటలైజ్ చేసినట్లు వెల్లడించారు. మిగిలిన ఫారాలను కూడా గడువులోగా పూర్తి చేయడానికి అధికారులు కృషి చేస్తున్నారని, ప్రజలందరూ సహకరించి సరైన వివరాలు అందించాలని ప్రత్యేక అధికారి పి. యస్. కుమార్ విజ్ఞప్తి చేశారు.

# ఈనెల 11వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి




జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, జూలై 8;

ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను ప్రజలు, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్, మాచర్ల సివిల్ జడ్జి శ్రీనివాస్ కళ్యాణం, ప్రశాంత్ కోరారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు, రాజీపడదగ్గ సివిల్, క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా వేగంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లోక్ అదాలత్ కోసం నోటీసులు అందుకున్న కక్షిదారులు తమ లాయర్లను సంప్రదించి, కేసుల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కోర్టుల ద్వారా నోటీసులు అందిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం ద్వారా చట్టపరమైన ఇబ్బందులను తొలగించుకోవచ్చని పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పు తుది తీర్పుగా పరిగణించబడుతుందని, దీనివల్ల కక్షిదారులకు సమయం, డబ్బు ఆదా అవ్వడమే కాకుండా, ఇరువర్గాల మధ్య సామరస్యం పెరుగుతుందని వారు వివరించారు.

ఈ సమావేశంలో ఏపీపీ శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మర్రి శ్రీనివాస్ రెడ్డి, బార్ అసోసియేషన్ రామా నాయక్, భూలక్ష్మి పలువురు న్యాయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన రాజన్న. కుందుర్పిలో 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.





కుందుర్పి, జూలై 8 (జనసముద్రం): న్యూస్

మండల కేంద్రమైన కుందుర్పి లో వైయస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి ఘనంగా నిర్వహించారు.

మొదట వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన నాయకులు, అనంతరం ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుందుర్పి మండల అబ్జర్వర్ ములకనూరు తిమ్మరాయప్ప మాట్లాడుతూ, ప్రజల కోసం జీవితాంతం సేవ చేసిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపాయని పేర్కొన్నారు.

మండల కన్వీనర్ హనుమంతరాయుడు మాట్లాడుతూ, రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళల సంక్షేమమే వైఎస్ఆర్ పాలన లక్ష్యమని చెప్పారు. ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని, ప్రజలకు సేవ చేయడమే రాజన్నకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల నాగరాజు, మండల ఉపాధ్యక్షులు భీమప్ప, సుదర్శన్ రెడ్డి, మాజీ వాల్మీకి స్టేట్ డైరెక్టర్ పాలక్షి, మాజీ సర్పంచులు రామమూర్తి, అత్తావుల్లా, వెంకటేష్, ఓబన్న, లింగప్ప, తిప్పేస్వామి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాజ్‌గోపాల్, మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, జిల్లా, తాలూకా, మండల స్థాయి నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్లు భీమవరంలో అన్న క్యాంటిన్ ను పరిశీలించిన ఎమ్మెల్యే అంజిబాబు





భీమవరం జులై 08 జనసముద్రం జిల్లా ప్రతినిధి ధనుంజయ్

పేదల ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్లు అని, నాణ్యమైన భోజనమే లక్ష్యమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం పాత బస్టాండ్ దగ్గరున్న ఉన్న అన్న క్యాంటిన్ ను ఎమ్మెల్యే అంజిబాబు బుధవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంతమందికి టోకెన్లు ఇస్తున్నారు, భోజనం నాణ్యత ఎలా ఉంది, ఏమైనా లోపాలున్నాయా వంటి వివరాలను నిర్వాహక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. భోజనం కోసం వచ్చిన వాళ్ళతో కొంత సేపు ముచ్చటించారు. అన్నా క్యాంటీన్ లో వడ్డిస్తున్న భోజనం పట్ల వారందరూ సంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్నా క్యాంటీన్ లలో భోజనానికి ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పేదవాడికి 5 రూపాయలు కే కడుపు నిండా మంచి భోజనం అందిస్తున్నామన్నారు. భీమవరంలోని 3 ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లో కూడా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు నాణ్యతగా అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. ప్రతిరోజు క్యాంటీన్ లో సుమారు 1000 మందికి పైగా మూడు పూటలు తింటున్నారని వివరించారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఆరోగ్య వర్షిణీ ట్రస్ట్ పొత్తూరి రామరాజు



మొగల్తూరు జులై 08 జనసముద్రం

మొగల్తూరు మండలం పాతపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆరోగ్య వర్షిణీ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి, ఆట వస్తువులు తదితర విద్యా అవసరాల సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి నరసాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పోత్తూరి రామరాజు ముఖ్య అతిథిగా హాజరై, తన చేతుల మీదుగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టేషనరీ, ఆట సామగ్రిని అందజేశారు. రామరాజు మాట్లాడుతూ, విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, వారికి నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి విద్యాభివృద్ధికి ఆరోగ్య వర్షిణీ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, సమాజంలోని ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ నాగిడి రాంబాబు ట్రస్ట్ చైర్మన్. కొప్పాడ ఉమామహేశ్వరరావు, బొడ్డు సాంబమూర్తి, బస్వానీ రెడ్డి గుబ్బల నాగరాజు, జోగి పండు, మామిడి శెట్టి సత్యనారాయణ, బొల్ల చంటి కుక్కల వాసు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ట్రస్ట్ సభ్యులు, టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మరపురాని మరువలేని ప్రజా నేత దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి



లిలక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ జులై 8

మరుపురాని, మరుపురాని, అభివృద్ధి ప్రదాత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి లు పేర్కొన్నారు. బుధవారం వైయస్సార్ 77 వ జయంతి సందర్భంగా మండలంలోని కస్తూరిరాజుగారిపల్లి గ్రామం చాగలగుట్టపల్లి లోని వైఎస్ కాంస్య విగ్రహానికి గజమాలలు వేసి నివాళు లర్పించి కేక్ కట్ చేసి, జోహార్ వైయస్ఆర్,జై జగన్ ,జై శ్రీకాంత్ రెడ్డి అంటూ నినాదాలు చేసారు.ప్రజలకు మిఠాయిలు పంచి పెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టీ పేద ప్రజల గుండెల్లో స్థిర స్తాయిగా నిలిచిన మహనీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వారు అన్నారు.మండలంలోని దిన్నేపాడు



గ్రామం నరసింహారాజుగారిపల్లి, బెస్తపల్లి ఎస్సి కాలనీ,పందిళ్లపల్లి కస్వ, కొనంపేట గ్రామాలలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి వైస్సార్ విగ్రహాలకు గజ మాలలు వేసి ఘనముగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్,, వైఎస్ఆర్సిపి యువ నాయకులు దీనెపాటి గజేంద్రారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నాగలక్షమమ్మా సుబ్బారాయుడు, వైఎస్ఆర్సిపి యూత్ అధ్యక్షులు జగన్నాథ నాయుడు , ఎంపీటీసీలు జగన్ మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ,శంకర్ నాయుడు,, మాజీ సర్పంచ్ లు రమణయ్య, సిద్దక నాగిరెడ్డి, జనార్దన్ రెడ్డి, గడ్డం ప్రభాకర్ రెడ్డి,, వెంకటరమణ, దుర్గయ్య, మహేంద్ర బాబు, ఉప సర్పంచ్ లు సంజీవ రెడ్డి, చిన్నప్ప,రఫీ,లక్కిరెడ్డిపల్లి మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాబ్జన్,మైనార్టీ నాయకులు జాకీర్, ఖాజా, అలిభాష, జమాల్ బాషా, ఇర్షద్,వైయస్సార్సీపి నాయకులు మద్దిరేవుల అశోక్ రెడ్డి, ఢిల్లీ విశ్వనాథరెడ్డి, లక్ష్మిరెడ్డి,బంగ్రేడ్డి శంకర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, దప్పేపల్లి రంగారెడ్డి, మద్దిరేవుల రాఘవ రెడ్డి, కొండారెడ్డి, సభపతి నాయుడు,మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, దప్పేపల్లి ప్రసాద్ రెడ్డి, దాప్పేపల్లి శ్రీధర్ రెడ్డి, కొండా ఓబుల్ రెడ్డి, గుడ్లవారిపల్లి లక్ష్మీరెడ్డి,చెన్నారెడ్డి, వరుణ్ కుమార్, రఘునాధ రెడ్డి,ఢిల్లీ విశ్వనాధ రెడ్డి, లక్ష్మీరెడ్డి, మాల్ రెడ్డి, నారాయణ రెడ్డి, నరసరాజు, నాగరాజు, ఎంపీ వెంకటరమా రాజు, పవన్,మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ ఓబులేసు,,కొనంపేట రామాంజులు రెడ్డి, తోపిరెడ్డి గోపాల్ రెడ్డి, చిన్న వెంకటరమణ, ప్రతాప్, వెంకటేష్, వెంకటరమణ, విశ్వనాధ్, నారద,మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రమణ, ఈడిగపల్లి సుబ్బారాయుడు, రామయ్య, మాసూల్ సాబ్, పురుషోత్తం, , దిలీప్ రాజు, చంద్రశేఖర్,పురుషోత్తం, పూటకాలపల్లి రమణ, ఉప్పు శ్రీను,, మట్లి రెడ్డెయ్య,మాజీ డీలర్ శివమళ్లప్ప నాయుడు, భాను,సుబ్బయ్య,శేఖర్, నరసింహులు, పద్మనాభం,రమణ, శ్రీను, రవి, ఆంజనేయులు,నాగరాజా,జయరామ, చిన్నప్ప, వీరనాగయ్య, నాగేంద్ర, రమణయ్య,వీరనగయ్య,, సుధాకర్, ఆంజనేయులు, ఓబయ్య, గణేష్, నంద, ఓబయ్య, అంజి, మండలంలోని వైఎస్ఆర్ సీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాతపాడులో టీడీపీ యూనిట్ సమావేశం







- ముఖ్య అతిధులుగా పొత్తూరి రామరాజు
- ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ

మొగల్తూరు జులై 08 జనసముద్రం

మొగల్తూరు మండలం మొగల్తూరు, పాతపాడు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ యూనిట్ పరిధి సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేరవేయడంతో పాటు గ్రామాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారు. ఓటర్ల జాబితాను పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఈ ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టబడిందని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవడం, తప్పులను సరిదిద్దుకోవడం, అవసరమైన మార్పులు చేర్పులు చేసుకోవడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు.

తెలుగుదేశం పార్టీ విశిష్టత, పార్టీ సిద్ధాంతాలు, గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ సంస్థాగత బలోపేతం తదితర అంశాలపై ఆయన విస్తృతంగా చర్చించి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ. గుబ్బల నాగరాజు మొగల్తూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, బొల్లా చంటి మొగల్తూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కత్తిమండ ముత్యాలరావు మాజీ ఎంపీపీ, మామిడి శెట్టి సత్యనారాయణ పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, నాగిడి రాంబాబు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు. కలిదిండి కుమార బాబు, వెలిది ముక్తేశ్వరావు, సరిహద్దు దావీదు, మోకా ఏడుకొండలు మత్స్యకార సంఘం అధ్యక్షులు, గుండు రాజా, పితాని శేఖర్. జోగి పండు క్లస్టర్ ఇంచార్జ్, రామాని కృష్ణ, కొప్పాడి ఉమామహేశ్వర రావు, బొడ్డు సాంబమూర్తి, రేవు రామారావు, రేవు పాండు,

యూనిటీ ఇన్చార్జులు, బూత్ కన్వీనర్ , క్లస్టర్లు పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆద్యుడు... సంక్షేమానికి చిరునామా మహానేత వైఎస్ఆర్ గడికోట శ్రీకాంత్ రెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి



రామాపురం: జనసముద్రం న్యూస్ జులై 8

అభివృద్ధికి నడకలు నేర్పి, సంక్షేమ పాలనకు కొత్త నిర్వచనం ఇచ్చిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, హిందూపురం నియోజకవర్గ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.మహానేత డాక్టర్ వైఎస్ఆర్ 77వ జయంతి సందర్భంగా బుధవారం రామాపురంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్ఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో స్వర్ణయుగాన్నిచూసిందన్నారు. పేద



ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఆరోగ్యశ్రీ, అత్యవసర వైద్య సేవల కోసం 108, గ్రామీణ ప్రజలకు 104 వైద్య సేవలు, అర్హులందరికీ గృహ నిర్మాణం, రైతులకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి కోట్లాది మంది ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న మహానేత వైఎస్ఆర్ అని కొనియాడారు.

రాష్ట్రవ్యాప్తంగా అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మించిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కుతుందని, మన ప్రాంతానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తూ వెలిగల్లు, జరికోన, శ్రీనివాసపురం ప్రాజెక్టులను నిర్మించి రైతాంగానికి అపారమైన మేలు చేశారని తెలిపారు. రాయచోటి ప్రజలపై వైఎస్ఆర్‌కు ప్రత్యేకమైన అభిమానం ఉండేదని గుర్తు చేసిన ఆయన, రాయచోటి పట్టణ దాహార్తిని తీర్చడంతో పాటు రింగ్ రోడ్డు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, పలు విద్యా సంస్థలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. మహానేత వైఎస్ఆర్ చూపిన ప్రజాసేవా మార్గంలోనే నడుస్తూ ఆయన ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.

హిందూపురం నియోజకవర్గ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,లి రాష్ట్రంలో అభివృద్ధి అంటే ఏమిటో, సంక్షేమ పాలన ఎలా ఉండాలో మహానేత వైఎస్ఆర్ తన పాలనతో దేశానికే ఆదర్శంగా చూపించారని అన్నారు. రైతు, పేద, విద్యార్థి, మహిళ, కార్మికుడు ఇలా సమాజంలోని ప్రతి వర్గం సంక్షేమమే ఆయన పాలన లక్ష్యమని పేర్కొన్నారు. అందుకే ప్రజల హృదయాలలో వైఎస్ఆర్ శాశ్వతంగా నిలిచిపోయారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి వైఎస్ఆర్ అభిమానిబాధ్యత అని అన్నారు.

ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున జోహార్ వైఎస్ఆర్, వైఎస్ఆర్ ఆశయాలే మా ఆశయాలు అంటూ నినాదాలు చేస్తూ మహానేతకు ఘనంగా నివాళులర్పించారు.మండల వ్యాప్తంగా ఎంపిటిసి లు,మాజీ సర్పంచ్ లు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువత భారీగా పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి-బిజెపిజిల్లా ఇంచార్జ్ కొల్లా చిట్టి బాబు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 8:**
భారతదేశ ప్రధాని నరేంద్ర మోది సారధ్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల ను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని కడప జిల్లా బిజెపి జిల్లా ఇన్చార్జి కొల్లా చిట్టిబాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఒంటిమిట్ట బస్టాండ్ లోని బిజెపి కార్యాలయంలో బుధవారం కార్యకర్తలు సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలందరికీ ఉచితంగా ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున ఉచితబియ్యం ఆయుష్మాన్ భారత్ కింద ఉచిత వైద్య సేవలు రైతులకు పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి ఆరు వేలు సబ్సిడీతో ఎరువులు వంటి వంటి ఎన్నో పథకాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కేంద్రం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి గ్రామస్థాయిలో బిజెపిని బలోపేతం చేయాలని కార్యకర్తలను కోరారు . రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయకేతనం ఎగురవేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ నాయుడు ఒంటిమిట్ట మండల బిజెపి అధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘ చైర్మన్ పాటూరు గంగిరెడ్డి బిజెపి నాయకులు జగదీష్ బిజెపి స మస్తాన్ తదితరులు పాల్గొన్నారు

# రెండేళ్లలో 650 మందికి రూ.6.5 కోట్ల సీఎంఆర్ఎఫ్ సాయం. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**జనసముద్రం న్యూస్ అనంతపురం అర్బన్ జూలై 8:**
గత రెండేళ్లలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా 650 మందికి రూ.6.5 కోట్ల ఆర్థిక సాయం అందించామని, గత ఐదేళ్లలో మాత్రం రూ.1 కోటి కూడా పంపిణీ కాలేదని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.
అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే 18 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.11.30 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.
ఇప్పటివరకు 32 విడతల్లో 650 మందికి మొత్తం రూ.6.5 కోట్ల సాయం అందించామని వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో రూ.1 కోటి కూడా సీఎంఆర్ఎఫ్ ద్వారా పంపిణీ కాలేదని విమర్శించారు.
రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమాన ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో భారీ అప్పులు చేసినప్పటికీ, ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టామని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పింఛన్ల పంపిణీ జరుగుతోందని తెలిపారు. మంత్రి నారా లోకేష్ చొరవతో భారీ పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు రాష్ట్రానికి వస్తున్నాయని, పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు జరుగుతున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో నెంబర్-1 రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.
చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది.
## సాగునీటి ప్రాజెక్టుల ద్వారా నీటి విడుదల.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూలై 8 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



రాష్ట్రంలోని రైతులకు సకాలంలో సాగునీరు అందించాలనేదే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు పేర్కొన్నారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా నీటి విడుదల కార్యక్రమం మరియు పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టాకు నీటిని విడుదల చేసే కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ మరియు పలువురు స్థానిక శాసనసభ్యులు పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రాజెక్టుల ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు మాట్లాడుతూ... వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేస్తూ, ఆయకట్టులోని ప్రతి ఎకరాన్ని సస్యశ్యామలం చేసేలా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందని చెప్పారు. ఖరీఫ్ సాగును దృష్టిలో ఉంచుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం పట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# అనంతపురంలో సంచలనం రేపిన హత్య కేసు ఛేదింపు నలుగురు నిందితుల అరెస్ట్

**జనసముద్రం న్యూస్ అనంతపురం అర్బన్ జూలై 8:**
బుక్కరాయసముద్రం మండలంలోని బీజేపీ కొట్టాల సమీపంలోని వెంచర్‌లో ఈ నెల 4వ తేదీన జరిగిన ఎరుకుల నాగరాజు హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి, హత్యకు ఉపయోగించిన పిడి బాకు, ఒక ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.
పోలీసుల వివరాల ప్రకారం, జూలై 4వ తేదీ రాత్రి సుమారు 10 గంటల సమయంలో ధర్మవరానికి చెందిన ఎరుకుల నాగరాజును మద్యం సేవించేందుకు తీసుకెళ్లిన కమ్మర సురేష్ తన వద్ద ఉన్న బాకుతో ఛాతీపై పలుమార్లు పొడిచాడు. అనంతరం సాకే కార్తీక్ బండరాయితో దాడి చేయడంతో నాగరాజు అక్కడికక్కడే మృతి చెందాడు.
దర్యాప్తులో ఈ హత్య వెనుక సాకే ఆంజనేయులు, సాకే కవిత, వెంకటరమణలు పన్నిన ముందస్తు కుట్ర ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మృతుడు నాగరాజు భార్య కవిత రెండు సంవత్సరాల క్రితం ఆంజనేయులతో వెళ్లిపోవడంతో ఇరు కుటుంబాల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయని, ఈ నేపథ్యంలో తమకు ప్రమాదం ఉంటుందని భావించిన నిందితులు హత్యకు కుట్ర పన్నినట్లు



విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు.
ఈ కేసులో సాకే ఆంజనేయులు (33), సాకే కవిత (32), కమ్మర సురేష్ (26), సాకే కార్తీక్ (26)లను అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన పిడి బాకు, ఏపీ21-డీా-0884 నంబరు గల బజాజ్ బు-100 మోటార్‌సైకిల్, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.
అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, రూరల్ డీఎస్పీ టి. శ్రీనివాసులు పర్యవేక్షణలో బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం. సుబ్బారాయుడు, ఎస్‌ఐలు పి.వై. ఆంజనేయులు, గోవిందు మరియు సిబ్బంది ప్రత్యేక బృందంగా దర్యాప్తు చేపట్టారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిందితులను ఇస్కాన్ టెంపుల్ సమీపంలో అరెస్టు చేశారు.
హత్య జరిగిన కొద్ది రోజుల్లోనే కేసును ఛేదించి నిందితులను అరెస్టు చేసిన పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ, రూరల్ డీఎస్పీ అభినందించారు.

# గుంటూరు బండ్లమూడి గార్డెన్స్ లో ఘనంగా జరిగిన హెర్బల్ లైఫ్ కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, గుంటూరు, జూలై 8;**
గుంటూరు పట్టణంలోని అమరావతి రోడ్డులో గల బండ్లమూడి గార్డెన్స్ లో హెర్బల్ లైఫ్ వారి కార్యక్రమంను ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, వాయలపల్లి అంజలి రాము మరియు పలువురు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు హెర్బల్ లైఫ్ గురించి, హెర్బల్ లైఫ్ ప్రొడక్ట్స్ గురించి, ప్రొడక్ట్స్ ఎలా వాడాలో, ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో చాలా చక్కగా వివరించారు.



# ఆహుతులను మంత్ర ముగ్ధులను చేసిన చిన్నారి నివేద ప్రద్రర్శన

**జనసముద్రంన్యూస్,మద్దీల పాలెం,విశాఖపట్నం,జూలై9**
మద్దిల పాలెం కళాభారతి ఆడిటోరియం లో రవళి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న శాస్త్రీయ నృత్య పోటీలలో చందన డాన్స్ అకాడమీ కి చెందిన నాలుగు సంవత్సరాల వయస్సుకల నివేదా ప్రదర్శించినా నృత్య ప్రదర్శన ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది,,నివేదకు శాస్త్రీయ నృత్య ప్రదర్శనలో ముందు ముందు రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని పోటీలకు హాజరైన పలువురు తమ యొక్క ఆశాభావన్నీ వ్యక్తం చేశారు,,

# ఘనంగా జరిగిన దివంగత వైయస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, జూలై 8 ;**
దివంగత మహానేత, ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి 77వ జయంతి ని మాచర్ల పట్టణం లో బుధవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ జయంతి సందర్భంగా మాచర్ల పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ సెంటర్ నందు గల వై.యస్.ఆర్ విగ్రహానికి పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ మరియు పులిహోర పంపిణీ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# కార్యకర్త ఆకస్మిక మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్త పరచిన శ్రీకాంత్ రెడ్డి



**రామాపురం జనసముద్రం న్యూస్ జులై 8**
రామాపురం మండలం నల్లగుట్టపల్లె బిసి కాలనీకి చెందిన వైఎస్ఆర్ సిపి కార్యకర్త దేవపట్ల శేఖర్(48) గుండెపోటుతో మృతి చెందారు.సమాచారం తెలుసుకున్న వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి బిసి కాలనీలో శేఖర్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.అతని ఆకస్మిక మృతిపట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వారి కుటుంభ సభ్యులను పరామర్శించి, అండగా ఉంటామన్నారు.

# ఆయిల్ ఫామ్ పండ్ల తోటలు సాగు చేయండి
## జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర



**జన సముద్రం న్యూస్ రిపోర్టర్**
**గంగారం మండలం జూలై 8.**
మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రంలోని చింతగూడెం కోమట్లగూడెం గంగారం కాటినాగారం పలు గ్రామాలలో ఈరోజు జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర పర్యటించి రైతులతో నేరుగా మాట్లాడారు. రైతులు దీర్ఘకాలంగా ఒకే రకమైన పంటలు సాగు చేయకుండా పంట మార్పిడి పద్ధతులను అవలంబించి తద్వారా అధిక లాభాలు పొందాలని సూచించారు. రైతులు ఆయిల్ ఫామ్ పప్పు దినుసులు పండ్లతోటలు వంటి పంటలను వేయాలని దానికి కావలసిన అన్ని రకాల సౌకర్యాలు నీటి వసతి ఉండాలని తెలిపారు. యూరియా బుకింగ్ యాప్ మరియు బుకింగ్లను పర్యవేక్షించారు రైతులతో సంభాషించి వారికి నానో యూరియా నానో డిఏపి వాడకం గూర్చి తెలిపారు. మండలంలోని యూరియా నిల్వల లభ్యతను ఏఆర్ఎస్కె హెచ్ఎసిఎ పిఎసిఎస్ సెంటర్లను పరిశీలించారు రైతులకు యూరియా కావలసినంత అందుబాటులో ఉందని అందరూ యాప్ లో బుక్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగారం ఏవో వేణు యాదవ్. గంగారం ఏ ఈ ఓ రాజేష్. పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram